సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 9 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 168

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ ద్వాదశి రా.11.56, మక ఉ.11.29 వర్జ్యం రా.7.58 నుంచి 9.40 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.27 వరకు

లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5 లో

- టారిఫ్‌ల విషయంలో చర్చలకు సిద్ధమన్న ట్రంప్
- లాభాలతో ప్రారంభమైన యూరోపియన్ మార్కెట్లు
- 1,089 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 374 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## జాతీయ నాయకులపై కుట్ర



- భాజపా-ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే ఆరోపణలు
- ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకం
- పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ మధ్య విభేదాలున్నయని తప్పుడు ప్రచారం

వివరాలు-6లో

మహాత్మునికి సీఎం రేవంత్
# నివాళులు




3 లో

- సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను అడిగి తెలుసుకున్న సీఎం
- ఆశ్రమంలో గాంధీజీ వాడిన చరకను తిప్పిన రేవంత్ రెడ్డి
- ఆశ్రమంలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న సీఎం



జాతిపిత మహాత్మా గాంధీ జన్మించిన గుజరాత్ ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గాంధీజీ గురించి అడిగి తెలుసుకున్నారు.

అట్టడుగు స్థాయి పారిశ్రామికవేత్తలకు
# ముద్రాతో సాధికారత

- పారిశ్రామిక వేత్తలుగా మహిళలను తీర్చడమే లక్ష్యం
- ప్రపంచంలోనే అత్యల్ప ఎన్పీఏ రేటు
- కేవలం ఏడాదికి 3.5% వద్ద నమోదవుతోంది
- ముద్రతో భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రజాస్వామ్యం యుతం
- ముద్ర లోన్ స్కీమ్‌పై ప్రధాని ప్రశంసలు

*ముద్ర స్కీమ్లోని నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ రేటు ఈ విభాగంలో ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 10 ఏళ్ల క్రితం ఏప్రిల్ 8న ప్రారంభించిన ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) రూ. 33 లక్షల కోట్ల విలువైన 52 కోట్ల రుణాలతో అట్టడుగు స్థాయి పేదలకు సాధికారత కల్పించడంలో భారీ విజయాన్ని సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం హైలైట్ చేశారు.*



6 లో

అమల్లోకి
## వక్ఫ్ చట్టం




6 లో

**ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల**

పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్లో పేర్కొంది.



6 లో

## తక్షణమే వెళ్లిపోండి

- లేకుంటే రోజుకు రూ.86 వేల జరిమానా
- అక్రమ వలసదారులకు ట్రంప్ హుకుం
- డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్ల్యాండ్ సెక్యూరిటీ ఆదేశాలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

పది నిమిషాల్లోనే
## రిజిస్ట్రేషన్

- స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



3 లో

రేవంత్ రెడ్డి, కేటీఆర్
## ఇద్దరూ దోస్తులే

- ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్‌కు ఇద్దరూ కలిసే వెళ్లారు
- హైదరాబాద్‌లో త్వరలో జరగబోయే మీటింగ్‌ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు
- అవినీతిపరులపై ఉక్కుపాదం మోపేది మోడీ సర్కారే




2 లో

*తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బులు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది.*

కాంగ్రెస్ అంటేనే
## స్కాముల మయం

- ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు... కేసీఆర్‌ను ఓడించారు
- పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు
- సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది
- బిజెపి ఎంపీ ఈటల రాజేందర్

*ప్రజలు రేవంత్ రెడ్డినీ సీఎం గా గెలిపించలేదని అరాచక పాలన కొనసాగించిన కేసీఆర్ ను ఓడించారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలు, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది*



2 లో

## అంతా ఇంతే!




అందుకే చెప్పాను సార్ అప్పుడప్పుడూ ఫాంహౌస్ నుండి బయటకు వెళ్లాలని

బిఆర్ఎస్ అధ్యక్షునిగా
## బీసీని చేసే దమ్ముందా

- మీరు అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తారా
- ఎమ్మెల్సీ కవిత బీసీలపై మొసలి కన్నీరు
- మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్ గా చిన్న శ్రీశైలం యాదవ్
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



3 లో

*టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చే దమ్ముందా భవిష్యత్తులో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తారా అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు.*

రెండు రాష్ట్రాల్లో ఘనత సాధించింది
## టీడీపీ, బీఆర్ఎస్‌లే



2 లో

- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించు కుంటున్నామని వెల్లడి
- కేసీఆర్‌ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ ఆలోచిస్తున్నారని మండిపాటు : కేటీఆర్

సేవ కార్యక్రమాలు నిర్వహించడం
## అభినందనీయం

- నిరుపేదలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి
- ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి
- తద్వారా కాంగ్రెస్ నేతలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేదలకు సహకరించాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్



2 లో

తమిళనాడు గవర్నర్ తీరు
## సరికాదు



- చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు
- గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై సుప్రీం కోర్టు సీరియస్
- ఇష్టాను సారం బిల్లులు నిలిపేయడం కుదరదని స్పష్టీకరణ

వివరాలు-6లో



# దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లపై తీర్పును స్వాగతిస్తున్నాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దిల్సుఖ్నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పు పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్సుఖ్నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాదులో మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందనీ పేర్కొన్నారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నాం. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటాం. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాం అని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. గత11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చింది. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదు. దీన్ని అన్ని రాజకీయపార్టీలు దీన్ని గుర్తుంచుకోవాలి. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించింది. ఈ పేలుళ్ళ సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యతనిస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంభించాలన్నారు.

# దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష

- అటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి దేశంలో ఉండడం దురదృష్టకరం
- బీజేపీపాలిత రాష్ట్రంలో ఈ ఘటన జరిగింది
- బీసీలు, ఎస్సీలకు వేరే కప్పుల్లో చాయ్ పోసే పరిస్థితి ఉంది అక్కడ
- ఎస్సీ, ఎస్టీలకే కాదు బీసీలకు కూడా అనేక సందర్భాల్లో ఇప్పటికీ అవమానాలు జరుగుతున్నాయి
- బీసీల కోసం ఎందుకు ధర్నాలు చేస్తున్నారని కొంత మంది ప్రశ్నిస్తున్నారు ?
- అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై ఇందిరా పార్కు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దీక్ష

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కంచా గచ్చిబౌలి భూముల విషయంలో చాలా ప్రమాదకరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఫోటోలు రూపొందించారని ఆరోపిస్తూ కేసులు పెట్టడానికి ఉపక్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు... ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని విమర్శించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కాదు.. అనుముల ఇంటెలిజెన్స్ తో రాష్ట్రానికి ప్రమాదం ఉందని ధ్వజమెత్తారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని, అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ అని, అనుముల ఇంటెలిజెన్స్ ను వాడి కులగణనను తప్పుదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు ఇందిరా పార్కు వద్ద దీక్ష చేశారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈ దీక్షా కార్యక్రమానికి వేలాది మంది బీసీలు, ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష సాగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారంటా అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు వెబ్ సైట్ లో పెట్టామని, మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఆ ధైర్యం లేదు ? అని ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ వివరాలు వెల్లడించలేదని, తెలంగాణలో చేసిన కులగణన వివరాలను వెల్లడించలేదని ప్రస్తావించారు. బీసీ కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది కాబట్టి ఆ పార్టీపై ఒత్తిడి చేయాలని అన్నారు. కులగణనపై అధ్యయనం పూర్తి చేసే వరకు మనం మాట్లాడవద్దని స్వతంత్ర అధ్యయన కమిటి హెచ్చరించిందని, మీరెవరు మాకు హెచ్చరిక చేయడానికి అని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేశారు.కాగా, ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో తరతరాలుగా వెనుకబడ్డ జాతులకు న్యాయం జరగాలని కాంక్షించిన వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలే తనకు గురువు అని అంబేద్కర్ చెప్పారని, మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి పూలేని కీర్తించారు. కులవివక్షకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారని చెప్పారు. అసెంబ్లీలో పూలే విగ్రహం పెడితే సమాజం స్ఫూర్తి పొందుతుందని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విగ్రహం కోసం పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు.



ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, సాహిత్య అకాడెమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ , మాజీ బీసీ కమిషన్ మెంబెర్ కిషోర్ గౌడ్ , టీఎస్పీఎస్సీ మాజీ మెంబెర్ సుమిత్ర తనోబా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జై సింహ , నివేదిత సాయన్న, ఆశిష్ యాదవ్ , బిఆర్యస్ గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు సామాల హేమ , సునీత , సరస్వతి ఆలకుంట హరి, లలిత యాదవ్ , బిఆర్యస్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీ యాదవ్ , సీనియర్ నాయకులు రోషన్ బాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామ్ చందర్ రావు , కో కన్వీనర్ బొల్ల శివ శంకర్, అలకుంటల హరి , హమాలీ శ్రీను ,కొట్టాల యాదగిరి ,ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్ ,రాచమల్ల బాలకృష్ణ , సురేందర్, డి కుమారస్వామి , కోల శ్రీనివాస్ , నిమ్మల వీరన్న , మురళి , సాల్వాచారి, శ్రీహరి, డి నరేష్ కుమార్ , జంగమ పరమేశ్వరి, గురం శ్రవణ్, ఏల్చాల దత్తాత్రేయ, రామ్ కోటి, గౌరిగే నర్సింహ , అశోక్ యాదవ్ ,లింగం శాలివాహన , పుష్ప చారి , మధు ,విజయ్ జితేంద్ర , కృష్ణమ చారి, గోవర్ధన్ యాదవ్ , నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి , శ్రీధర్ రావు, ప్రశాంత్ అనంతుల, మారేపల్లి మాధవి , అర్చన సేనాపతి , భాస్కర్ యాదవ్ , సంపత్ గౌడ్, అప్పల నరేంద్ర యాదవ్ , పసుల చరణ్, ఈగ సంతోష్ , పెంట రాజేష్ , నవీన్ గౌడ్ , రాము యాదవ్ , మనోజ్ గౌడ్ , ప్రవీణ్ ముదిరాజ్ , అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం

# అభినందనీయం

- నిరుపేదలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి
- ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలి
- తద్వారా కాంగ్రెస్ నేతలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేదలకు సహకరించాలి
- స్పీకర్ గడ్డం ప్రసాద్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి మంగళవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు సమస్యలు విన్నవించారు. స్పీకర్గా బాధ్యతలు చేపట్టి అసెంబ్లీని హుందాగా నడువుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవలో స్పీకర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైఖేల్, ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు డా. రఘునాథ్ బాబు అరిగేలా పాల్గొన్నారు.రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు,
సామాజిక సేవా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. శేరి సతీష్ రెడ్డి గతంలో నియోజకవర్గంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్పీకర్ తో పంచుకోగా, డా. రఘునాథ్ బాబు ఆధ్వర్యంలోని ఆదరణ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా సమగ్రంగా వివరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడానికి ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేసి గత 22 ఏళ్లుగా సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజల కోసం పనిచేసే ప్రతి ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# రేవంత్ రెడ్డి, కేటీఆర్ దోస్తులే

- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదే రేవంత్ రెడ్డి
- చెన్నై డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు
- హైదరాబాద్ లో త్వరలో జరగబోయే మీటింగ్ ను ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నరు
- ఆ ఇద్దరూ కలిసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలతో ఓటేయించారు
- తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పినా కేటీఆర్ బుద్ధి మారలేదు
- రేవంత్ రెడ్డిని కాపాడేందుకు కేంద్రంలో ఉన్నది కేసీఆర్ సర్కార్ కాదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలు (ప్రాణ మిత్రులు) గా మారారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ హైదరాబాదులో విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈరేస్, ఫాంహౌజ్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మొదట్లో మాట్లాడారు. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గు చేటు. అందుకు ప్రతిఫలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) భూములను తెగనమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే... పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు సహకరిస్తున్నది రేవంత్ రెడ్డి, కేటీఆర్ లే. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంచింది కేటీఆరే. హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలి. ఎందుకంటే కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి పాలన కొనసాగుతోంది. అవినీతిపరులు, భూదోపిడీదారులపై ఉక్కుపాదం మోపే మోదీగారి పాలన కొనసాగుతోంది. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా? తేల్చుకోవాలనీ సూచించారు.

## తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్లకు

# దరఖాస్తులు : అబ్కారీశాఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అబ్కారీశాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించింది. 331 రకాల కొత్త ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లకు, అలాగే 273 రకాల ఫారిన్ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొంది.

# ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలి

- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలోని మూడు గ్రామాలు
- ఇప్పటికే పని మొదలు పెట్టిన అగ్రి, హార్టీ కల్చర్ అధికారులు
- పైలట్ ప్రాజెక్టును సక్సెస్ చేయడానికి త్వరలో కోర్డినేషన్ కమిటీ
- రైతులను ఉద్యాన వన పంటల వైపు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మూడు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సాగువిస్తీర్ణం పెంచాలని సూచించారు. దానికి సంబంధించి రైతు కమిషన్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తోపాటు మెంబర్ సెక్రెటరీ గోవిందు వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, నాబార్డ్ అధికారులు, కమిషన్ డీఏవో సంధ్యారాణి, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, ఎన్జీవోల ప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి పైలట్ ప్రాజెక్టు యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడెం, మొండి గౌరెల్లి, చౌదరి గూడ గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి కావాలి అనేది గుర్తించడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం, నీటి వనరులు తక్కువగా ఉంటాయి కాబట్టి నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల సాగుచేయాలని సూచించారు. దానికి తగ్గట్టుగా అధికారులు రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. లను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలన్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా కూరగాయలు ఆకుకూరలు పండ్లు పూలతోటల సాగు విస్తీర్ణం పెంచే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఒకటిరెండు రోజుల్లో అధికారుల కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖల తోపాటు మార్కెటింగ్, నాబార్డు, ఎన్జీవో ప్రతినిధులు ఉండనున్నారు. రైతు కమిషన్ నుండి ఒక అధికారికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఈ కమిటీ రంగారెడ్డి జిల్లాలో యాచారం మండలంలోని మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు విజయవంతం చేయడానికి పనిచేయనుంది.

# తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత సాధించింది టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలే

- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్నాము
- కేసీఆర్‌ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ ఆలోచిస్తున్నారు : కేటీఆర్ మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతి పెద్ద పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నది టీడీపీ, బీఆర్ఎస్ లే అని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో 1,200 ఎకరాల్లో పార్కింగ్ తో పాటు బహిరంగసభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కేటీఆర్ చెప్పారు. 3 వేల బస్సులు ఇవ్వాలని ఆర్టీసీని కోరామని... ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఈ సమావేశం అతిపెద్ద సమావేశం అవుతుందని చెప్పారు. బహిరంగ సభ తర్వాత కార్యకర్తలు, విద్యార్థుల సభ్యత్వాలను నమోదు చేస్తామని తెలిపారు. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని చెప్పారు. సభ్యత్వ నమోదు తర్వాత పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేసుకుంటామని ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తలకు శిక్షణ సమావేశాలు ఉంటాయని కేటీఆర్ చెప్పారు. 12 నెలల పాటు ప్రతి నెల ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బహిరంగసభకు ప్రభుత్వం అనుమతిని ఇవ్వకపోతే కోర్టు ద్వారా అనుమతిని పొందుతామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. లగచర్లలో రైతులు నిరసన చేశారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారని అన్నారు. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూముల్లో 100 ఎకరాలను చదును చేయడం వల్ల జంతువులు రోడ్ల మీదకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టం..రెవెన్యూకు కొత్త ఊపిరి

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుంది
- హైదరాబాద్ లో జరిగిన రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి వస్తున్న భూ భారతి చట్టం రెవెన్యూ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరగడంతో పాటు రెవెన్యూ సేవలు, పౌర సేవలు చేరువ అవుయన్నారు. అలాగే రెవెన్యూ ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా లభించిందన్నారు. గ్రామీణ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం వలన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. మంగళవారం రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కె.రామకృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ వునర్నిర్మాణం అవుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు కూడా వునరేకీకరణ కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లుగా వస్తున్న పూర్వవు వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే జీపీవోలకు కూడా పదోన్నతులు వస్తాయన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఈ సభలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్య..తన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళన సభలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, డీఆర్వో వెంకటా చారి, వివిధ జిల్లాల్లో పని చేస్తున్న ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేష్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వవు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావుతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, పూర్వ వీఆర్ఓలు, వీఆర్ఏలు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలన గాంధీభవన్ నుండి నడుస్తోంది

- సీఎం రేవంత్ రెడ్డి నామమాత్రంగానే మిగిలిపోయాడు
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి నామమాత్రంగానే కనపడుతున్నట్లు ఉన్నారు. రాష్ట్రానికి సీఎం ఉన్నారా అన్న అనుమానం ప్రజల్లో గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వాన్ని గాంధీభవన్ నుండి నడిపిస్తున్నట్టుగా కనిపిస్తోందనీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్ ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ కు పాలనపై ఇంకా పట్టు రాలేదు. కాంగ్రెస్ పరిశీలకురాలే షాడో సీఎంగా వ్యవహరించడమంటే దేనికి సంకేతం? కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్.. ప్రభుత్వ హోదా లేని వ్యక్తిగా సచివాలయంలో మంత్రులు, అధికారులు పాల్గొన్న అధికారిక సమీక్షలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు.గాంధీభవన్కు పరిమితమై ఉండాల్సిన పార్టీ పరిశీలకురాలు, సచివాలయంలో షాడో సీఎంగా అధికార వ్యవస్థను ఒత్తిడికి గురిచేయడం ఏమిటి?రేవంత్ రెడ్డి మీ కేబినెట్ మంత్రులు అధికారుల కంటికి కనిపించరే. మీ అధికారుల్లోనైనా నియంత్రణ ఉందా? సీతారామ ఎత్తిపోతలపై జీవో ఇవ్వమంటే ముఖ్య కార్యదర్శి ఫోన్ ఎత్తడంలేదట. ఇది పబ్లిక్ సర్వీస్ కాదు సైలెంట్ సర్వీస్. ఎవరి హోదా ఏంటి? ఎవరి బాధ్యత ఏంటి? ఏవీ స్పష్టంగా లేని పాలన ప్రజల భవిష్యత్తుకు ప్రమాదం అని పేర్కొన్నారు. సన్నబియ్యంపై సమీక్షకు వెళ్లిన అధికారులు, లబ్ధిదారుల ఇళ్లలోకి వెళ్లి సన్నబియ్యం తినడం కాదు.. రొట్టెలు తింటున్నారు! మంత్రులేమో సన్నబియ్యం బాగుందని చెబుతున్నారు. ఫోజులకోసమేనా ఈ సర్వేలు..? సన్న బియ్యం తినాల్సిన అధికారులు రొట్టెలు తింటారు! కానీ పాపం ప్రజలతో మాత్రం సూపర్ అంటారు. ఇచ్చోడలో జరిగిన ఈ సంఘటన రేవంత్ రెడ్డి ప్రభుత్వ డ్రమా పాలనకు చిరునామా. నిజం ఏదో, నాటకం ఇంకేదో మరి. ఇది సన్నబియ్యం పథకం కాదు గాని బోగస్ నాటక ప్రదర్శన. పబ్లిసిటీకి ఫోజులు ఉన్నాయి పాలన మాత్రం నిల్. కంచ–గచ్చిబౌలిలో చెట్లు నరికి... ప్రజలదే తప్పంటారా? పర్యావరణాన్ని హరించి తలకిందులుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజలు ప్రశ్నిస్తే... ఫోటోలో ఏఐ ఉంది అంటూ తప్పించుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించాల్సిన సమయాల్లో ప్రజలపైనే నేరాన్ని నెట్టడం బాధాకరం అని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికేస్తారు ప్రజలు ఆందోళన చేస్తే ఫోటోలో ఏఐ ఉంది అంటారు! చెట్లు నరికింది నిజం... స్పందించాల్సింది ప్రభుత్వం కానీ ఇప్పుడు ప్రజలే దోషులవుతున్నారు! ప్రజల డిమాండ్ ఏఐ కాదు హక్కు! అటవీ సంరక్షణకి మిమ్మల్ని గుర్తు చేస్తే తప్పేంటి? సీఎం రేవంత్ రెడ్డి, మీ మంత్రులు ఫోటోలకు ఫోజులే తప్ప ప్రజలకు మేలు చేసిందేమీ లేదు. అధికారులు ఏమి చేయాలో మీ మంత్రులకు చెప్పాలసిన పరిస్థితి వచ్చింది. ఈ రాష్ట్రంలో మంత్రులు ఉన్నారా? ఎవరికి అధికారాలు



ఉన్నాయో, ఎవరు పదువులు అనుభవిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్రం పూర్తిగా దివాళా తీసిందంటూ.. ఇచ్చిన హామీలకు పంగనామం పెట్టడమేనా..? ఎన్నికలప్పుడు అప్పుల్లో ఉన్న రాష్ట్రం గురించి తెలిసీ కూడా .. ఎడాపెడా ఉచిత హామీలు.. అమలుకు నోచుకోని హామీలు గుప్పించడం ప్రజలను మోసం చేయడమే కదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాసమస్యలపై అసలు ఎవరిని అడగాలో అర్థమవ్వడం లేదు.. మీ ప్రజాపాలన ఏమైంది..? ఇవన్నీ ప్రజల దృష్టి మళ్లించడానికి సాగిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాల్సిన సమయంలో పబ్లిసిటీ డ్రామాలతో ప్రజల్ని మాయ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.



# విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ...

### యూనివర్సిటీలో ఖాళీల నియామకం గైడ్ లైన్స్ విడుదల శుభపరిణామం : ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులలో 50 శాతం ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం ద్వారా విద్యారంగంపై ఆయనకున్న శ్రద్ధను సూచిస్తుందని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. రాష్ట్రంలో ఏ రంగంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకత అని కొనియాడారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో తగినంతమంది లెక్చరర్లు లేకపోవడం వల్ల న్యాక్ గ్రేడింగ్ తగ్గిపోయే ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని ఇటీవల తాము సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారన్నారు. రాష్ట్రంలోనే అన్ని యూనివర్సిటీలోని లెక్చరర్ పోస్టుల్లో 50శాతం ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ మేరకు గైడ్లెన్స్ విడుదలయ్యాయి అన్నారు. సుమారు 10 ఏళ్లుగా యూనివర్సిటీలో లెక్చరర్ల నియామకం జరగలేదని, లెక్చరర్ల కొరత వేధిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్న గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేశారన్నారు. ఇదిలా ఉండగా లెక్చరర్ పోస్టుల భర్తీ వల్ల తమ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందంటూ కొంతమంది కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని సిఎం భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పలు రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే సమయంలో అధ్యాపకుల బాగోగులు కూడా ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.

# మహాత్మా గాంధీకి రేవంత్ నివాళులు

- సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను అడిగి తెలుసుకున్న సీఎం
- ఆశ్రమంలో గాంధీజీ వాడిన చరకాను తిప్పిన రేవంత్ రెడ్డి
- ఆశ్రమంలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్న సీఎం












తెలంగాణ బ్యూరో ప్రతినిధి; జాతిపిత మహాత్మా గాంధీ జన్మించిన గుజరాత్ ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గాంధీజీ గురించి అడిగి తెలుసుకున్నారు. అహ్మదాబాద్ సబర్మతీ ఆశ్రమం సందర్శించి జాతిపిత మహాత్మ గాంధీ కి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మాగాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో గాంధీ వాడిన చరఖాను తిప్పి దాన్ని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్నారు.

# పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

- స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తొలుత ప్రయోగాత్మకంగా 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ తెలంగాణ రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ అమల్లోకి వస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ప్రారంభంలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా 10-15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. పత్రాల రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే అవసరం లేకుండా ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురానున్నట్లు ఈరోజు విడుదల చేసిన ప్రకటనలో మంత్రి తెలిపారు. హైదరాబాద్లోని అజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట, మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఖమ్మం జిల్లాలోని కూసుమంచి, ఖమ్మం, మేడ్చల్, మహబూబ్ నగర్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ పోర్టు, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూలుతో సహా మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# గురుకులాల్లో 2025 -26 అకడమిక్ నుండి పూర్తి స్థాయిలో కోడింగ్ కోర్సులు

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు
- ఐదేళ్లకు ఆర్‌పీఫ్యూ - కే ఫౌండేషన్‌తో ఎం ఓ యూ ఒప్పందం
- ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు కోడింగ్‌పై శిక్షణ
- వెల్లడించిన టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ కార్యదర్శి డా. వి. ఎస్. అలగు వర్షిణి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటు నైపుణ్యం అనేది కీలకం. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్న ఇప్పుడు ఇదే అంశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు , వీలైనంత త్వరగా జీవితంలో ఒక మంచి హోదా , ఉజ్వల భవిష్యత్తుతో పాటు మంచి వేతనం వున్న ఉద్యోగాలవైపు ఇప్పటి యువత దృష్టి సారించింది . ఇలా విద్యార్థుల అభిరుచులు , వారి ఆశయాలు , ,ఆకాంక్షలకు అనుగుణంగా విద్యాసంస్థలో విద్యార్థులకు పై శిక్షణ ఇవ్వాలని కార్యదర్శి డా. వి. ఎస్. అలగు వర్షిణి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. 2025 -26 విద్యా సంవత్సరం నుండి గురుకులాలలో 238 పాఠశాలలో ఈ కోడింగ్ కోర్సు శిక్షణ ఇవ్వనున్నట్టు కార్యదర్శి గారు వెల్లడించారు. గత ఏడాది కేవలం ఒక్క మొయినాబాద్ పాఠశాలలో మాత్రమే ఈ కోడింగ్ శిక్షణ ఉండేది, దీనిని రాష్ట్రవ్యాప్తంగా వున్నా అన్ని పాఠశాలలో విస్తరింపజేయాలని సంకల్పించారు. ఈ శిక్షణకు లండన్ కు చెందిన తో ఐదేళ్లకు గాను గురుకుల సంస్థతో ఒప్పందం ( ఎం ఓ యూ ) కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఫౌండేషన్ వారు విద్యార్థులకు కావాల్సిన నైపుణ్య శిక్షణ ,కరిక్యులమ్ ( పాఠ్య ప్రణాళిక ) , అక్షన్ ప్లాన్ ( కార్యాచరణ ప్రణాళిక ) , మోనిటరింగ్ ( పర్యవేక్షణ ), పెడగోజి ( బోధన ) వంటి అంశాలలో ఫౌండేషన్ వారి సారథ్యంలో ఈ పర్యేక్షణ కొనసాగనుంది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలో విద్యనభ్యసిస్తున్న 6 నుంచి 9వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ వరకు చదివే విద్యార్థులందరికీ సాంకేతికత అంశాల్లో రాటుదేలేలా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ(ఏఐ), కోడింగ్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆన్లైన్ టూల్స్కు సంబంధించిన పాఠ్యాంశాల్ని వారికి బోధించేందుకు రంగం సిద్ధం చేసింది. పైలట్ ప్రాజెక్ట్ గా ప్రతి పాఠశాలలో 5 గురు విద్యార్థులను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా అమలు చేసింది. దాని ఫలితాలు మెరుగ్గా ఉండటంతో ఫౌండేషన్ ప్రతినిధులను ఒప్పించడం ద్వారా రానున్న విద్యా సంవత్సరం(2025-26) నుంచి ఈ పాఠ్యాంశాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేసేందుకు గురుకుల కార్యదర్శి పక్షద్భంది ప్రణాళికను రూపొందించారు. అన్ని పాఠశాలల్లో కంప్యూటింగ్ పాఠ్యాంశాలను రెగ్యులర్ సబ్జెక్టుగా కూడా ప్రవేశపెడుతున్నారు. విద్యార్థులకు రెండు గంటలపాటు తరగతులు మరియు రెండు గంటల ప్రాజెక్ట్ వర్క్ కోసం విద్యార్థులకు నేర్పిస్తారు. ఫౌండేషన్ చేత రూపొందించబడిన అంతర్జాతీయ పాఠ్యాంశాల ప్రకారం పుస్తకాలను విద్యార్థులకు అందిస్తారు. పాఠశాలలోని దాదావు 1 ,52 , 000 మంది విద్యార్థులందరికీ కంప్యూటింగ్ పాఠ్యాంశాలను ఒక సబ్జెక్టుగా నేర్పడంతో పాటు మూల్యాంకనం చేస్తారు. కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేస్తారు. కోడింగ్, శిక్షణతో పాటు ప్రతి సంవత్సరం దాదావు 250 మంది విద్యార్థులు ఒక ప్రాజెక్టో పని చేసే అవకాశాన్ని పొందుతారు.

## ఆరోపణలు నిరూపిస్తే పల్లా రాజేశ్వర్ రెడ్డి
# ఇంట్లో గులాంగిరీ చేస్తాను



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2 వేల ఎకరాలను కబ్జా చేశానని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కడియం తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో పాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ టి. రాజయ్య ఇంట్లో గులాంగిరి చేస్తానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. దేవునూరు గుట్టలను తాను ఆక్రమిస్తున్నానంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆరోపణలను తోసిపుచ్చారు. తన ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఆయన అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తాను 2 వేల ఎకరాలను కబ్జా చేశానని చెబుతున్నారని మండిపడ్డారు. బినామీలకు భూములను అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నానని తనపై దుష్ప్రచారం చేస్తున్నారని కడియం శ్రీహరి వాపోయారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నాపై చేసిన ఆరోపణలు తప్పయితే బీఆర్ఎస్ నేతలు నాకు గులాంగిరీ చేస్తారా? అని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ అంటేనే స్కాములమయం

- ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు
- కేసీఆర్‌ను ఓడించారు
- పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు
- సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజలు రేవంత్ రెడ్డినీ సీఎం గా గెలిపించలేదని అరాచక పాలన కొనసాగించిన కేసీఆర్ ను ఓడించారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలు, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులు డాక్టర్ లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎక్స్ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్క కొమరయ్య, ఏ వి ఎన్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇతర రాజేందర్ మాట్లాడుతూ బీహార్ వెళ్లి మమ్మల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద అబిడ్స్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.పార్టీలో వైరుధ్యాలు ఉంటాయి.. బీజేపీలో ఇంత కాంపిటేషన్ ఎప్పుడు లేదు. పోటీ పెరుగుతుంది అంటే పార్టీ బలంగా ఉన్నట్టు పార్టీని ఎవరు నడపాలని పెద్దలు నిర్ణయిస్తారు. పార్టీని గెలిపించడంలో భుజం భుజం కలిపి నడుద్దాం. కొట్లాడే వారిదే విజయం. పోరాటమే మనల్ని బ్రతికిస్తుంది దిమ్మ తిరిగాలన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాములమయం. సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది.
బీహార్ వెళ్లి మమ్ముల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు.. మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, శేఖర్ జి, శ్రీరాములు,సామ రంగారెడ్డి, రవి కుమార్ యాదవ్, మాధవరం కాంతారావు,శేఖర్ జి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురభి రవీందర్ రావు, నరేష్, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి, గీతారెడ్డి, కేశవరావు, కుమార్ యాదవ్, మని భూషణ్, దుర్గాప్రసాద్, నరసింహ చారి, రమేష్,కమలాకర్ రెడ్డి, దీపక్, రామ్ రెడ్డి, వెంకట స్వామి రెడ్డి, కవిత, అనిత, జ్యోతి, సురేష్, సుధాకర్, రాజు, విష్ణు,మరియు స్టేట్ లీడర్స్, డిస్ట్రిక్ ప్రెసిడెంట్స్, మరియు ఈ కార్యక్రమంలో స్టేట్ ఆఫీసు లీడర్స్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, డిస్ట్రిక్ట్ ఆఫీస్ లీడర్స్, డిస్ట్రిక్ట్ లీడర్స్, డివిజన్ ప్రెసిడెంట్, డివిజన్ లీడర్స్, సీనియర్ లీడర్స్, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా
# మిస్ వరల్డ్ పోటీలు

- హైదరాబాద్ రానున్న 120 దేశాల మోడల్స్
- చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్ల ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్
- స్వాగత ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా, తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు ఉండాలని తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మిత సభర్వాల్ అధికారులకు దిశానిర్దేశం.స్వాగత ఏర్పాట్ల పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మే 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ పోటీలలో 120 దేశాలకు చెందిన మోడల్స్ పాల్గొంటారు. వారు మే 6, 7 న హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో వారి రాక సందర్భంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. వీటి ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్లతో ప్యాలెస్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. 120 మంది మోడల్స్ తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్ ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటోషూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వెల్కం డిన్నర్ ఉంటుంది. నిజాం వంటకాలు, తెలంగాణ రుచులు మెన్యూలో ఉంటాయి. ఈ సమీక్షలో టూరిజం డైరెక్టర్ హనుమంతు, డైరెక్టర్ యూత్ సర్వీసెస్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, సెట్విన్ ఎండి వేణుగోపాల్, టూరిజం, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్‌పై వాల్మీకి విగ్రహం

- రామాయణం వాల్మీకి సంస్థ కార్యక్రమంలో డాక్టర్ వైజయంతి
- డాక్టర్ లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రామాయణ మహాకావ్యం మొత్తం సమయ పాలన అనే అంశంపై నడుస్తుందని డాక్టర్ వురాణపండ వైజయంతి చెప్పారు. ఈ అంశాన్ని రామ జననం నుంచి పట్టాభిషేకం వరకూ సోదాహరణంగా వివరించారు. వాల్మీకి సాంస్కృతిక సంస్థ శ్రీరామ నవమి వురస్కరించుకుని హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో గనుల శాఖ డైరెక్టర్ గా వ్యవహరించిన వి.డి. రాజగోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. పార్లమెంటు సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ టి. గౌరీశంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాయణంలో ప్రతి కార్యానికీ, సమయంతో సంబంధం ఉంటుందని... ఇప్పుడు మనం దీనిని టేమింగ్ అనీ, సమయ నిర్వహణ అనీ అంటున్నామనీ వైజయంతి తెలిపారు. విశ్వామిత్రుని వెంట రాముల వారిని యాగ రక్షణకు పంపమని వసిష్ఠుడు చేసిన సూచనను పాటించడం.. సీత స్వయంవరం సహా పట్టాభిషేక సమయంలో కైక తన రెండు కోరికలనూ కోరడం కూడా సమయం చూసి చేసినవే అని చెప్పారు. ఏ సమయంలో ఏది ఏ రీతిలో చెప్పాలో కచ్చితంగా అలాగే జరుగుతుందన్నారు. అడవులకు వెళ్లిన రాముడిని హనుమంతుడు కలవడం ఆపై సుగ్రీవునితో మైత్రి, వాలి వధ, హనుమంతుని సముద్ర లంఘనం, సీతాదేవికి తన రాకను తెలియజెప్పిన సమయం.... ఇలా ప్రతి అంశంతోనూ సమయానికి అనుబంధం ఉందని తెలిపారు. రాముని పట్ల దశరథుని వాత్సల్యం అనంతరం రాముడు సోదరుల పట్ల చూపిన అభిమానాలు ఉపమానాలతో వివరించారు. అనంతరం డాక్టర్ వైజయంతికి వాల్మీకి సంస్థ జీవన సాఫల్య వురస్కారం అందజేసింది. అంతకు ముందు సాయంత్రం నాలుగు గంటలకు రామాయణం నేపథ్యంగా 57 మంది కవులు రాసిన కవితలను చదివారు. వీటితో ప్రచురించిన ఈ- వుస్తకాన్ని డాక్టర్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. కవులందరినీ రాజగోపాల్ సత్కరించారు. మొత్తం కార్యక్రమం దాదావు సుదీర్ఘంగా ఆరుగంటలపాటు సాగింది. ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ ప్రసంగిస్తూ, ట్యాంక్ బండ్ పై వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# బీఆర్ఎస్ అధ్యక్షునిగా బీసీని చేసే దమ్ముందా?

- మీరు అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి చేస్తారా?
- మీ ప్రభుత్వ హాయంలో అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదు
- ఎమ్మెల్సీ కవిత బీసీలపై మొసలి కన్నీరు
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చే దమ్ముందా భవిష్యత్తులో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తారా అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు. బీసీల పేరుతో
కల్వకుంట్ల కవిత దీక్ష పై జాజుల శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీలో కాదు హైదరాబాద్ నడి ఒడ్డున వూలే స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో వూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో వూలే విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదో ముందు కవిత బీసీలకు సమాధానం చెప్పాలనీ అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వైఖరి చూస్తుంటే చంపినోడే సంతాపం తెలిపినట్టుందనీ, బిఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీని నియమించాలనీ సూచించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ చేత కవిత ప్రకటింప చేయాలనీ, బీసీలపై కవిత మొసలి కన్నీరును బీసీలు ఎప్పటికీ నమ్మరు అని స్పష్టం చేశారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు సమయం ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీలను అణచివేయడానికే వారి నోరు మూయించడానికే బీసీ రాగం ఎత్తుకుంటున్న కవిత పని స్పష్టం చేశారు.
ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన పై కవిత కించపరుస్తూ మాట్లాడాడన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని ప్రకటించారు. కవిత చేసే ధర్నాలకు బిఆర్ఎస్ పార్టీలోని బీసీ నేతల మద్దతు లేనే లేదనీ ఎద్దేవా చేశారు. అందుకే ఆమె చేసిన ధర్నాలలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఎవరు పాల్గొనడం లేదన్నారు. బీసీల పోరాటానికి కవిత మద్దతు అవసరం లేదు బీసీలకు అండగా ఉంటానని అనడం అంటే గొర్రెల మందకు తోడేళ్లు కాపలా ఉన్నట్టు ఉంటుందన్నారు.
బీసీ సమస్యలపై బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నేతలు పోరాటం చేస్తే వారికి మద్దతుగా నిలబడతాం అని అన్నారు.
బీసీల గురించి కవిత మొదటగా మాట్లాడాలంటే కులగననలో పాల్గొనని, బీసీ బిల్లుకు మద్దతు తెలుపని తన తండ్రి కేసీఆర్ ను మొదటిగా కవిత నిలదీయాలన్నారు. ఏప్రిల్ 11న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబావూలే 198వ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. మహాత్మ జ్యోతిబావూలే 198వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్ గా చిన్న శ్రీశైలం యాదవ్ ఎన్నిక అయినట్లు ప్రకటించారు. హైదరాబాదులోని సచివాలయం దగ్గరలో రెండు ఎకరాలలో జ్యోతిబావూలే శృతి వనం ఏర్పాటుచేసి వూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంటు ఆవరణలో వూలే దంపతుల విగ్రహాలను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టింప చేయాలన్నారు.
జాతీయ రాష్ట్ర ప్రాజెక్టులకు ఎయిర్ పోర్టులు, నేషనల్ పార్కులకు మహాత్మ జ్యోతిబావూలే పేరు పెట్టాలనీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సమావేశంలో కుందరం గణేష్ చారి,
బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు, కనకాల శ్యాం కుర్మా బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు, ఈడిగి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ యువజన సంఘం, రావులకోల్ నరేష్ బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, పానుగంటి విజయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ యువజన సంఘం, గంగిరెడ్డుల నరసింహ సంచార జాతుల సంఘం అధ్యక్షులు, శ్యాము, ఎల్లన్న ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సర్కిల్-2, ఉప్పల్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
**నిట్ నెం.01/EEC-2/UPL/GHMC/2025-26,** **తేదీ: 07-04-2025**
**పని పేరు:** 5 పనుల కోసం "GHMC, ఉప్పల్ సర్కిల్-2, హబ్సిగూడలోని వార్డు నెం.8లోని బృందావన్ గార్డెన్ వద్ద ఇం.నెం.1-4-71/4/A నుండి 1-8-12/71 వరకు CC రోడ్డు వేయడం. ఇందిరానగర్, SBH బ్యాంక్ కాలనీ మరియు పరిసర ప్రాంతం, చిల్కానగర్, వార్డ్ నెం.7, ఉప్పల్ సర్కిల్-2, GHMCలోని అనేక ప్రదేశాలలో దెబ్బతిన్న CC రోడ్డు వేయడం.". **అంచనా వ్యయం : 131.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 16-04-2025 మ॥ 2.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ వి. హరిలాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-2, ఉప్పల్, GHMC
DIPR.RO.No.154-PP/CL/Advt/1/2025-26 , Dt: 08-04-2025

ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికై ప్రపంచంపై పన్నుల యుద్ధం ప్రకటించినప్పటి నుండి అది ప్రపంచాన్నే అల్లకల్లోలం చేస్తుంది. తాజాగా దీని వల్ల ప్రపంచ కుబేరులు, భారతీయ కుబేరులు కూడా భారీ నష్టాలను చవిచూశారు. అమెరికాకు పెద్ద వాణిజ్య భాగస్వాములు అయిన చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, యూకే మరియు యూరోపియన్ యూనియన్ వంటి దేశాలకు మరింత ఎక్కువ రేట్లను విధించారు. ఈ వార్త ప్రచారం అయిన తర్వాత గురువారం ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయాయి. ఎస్ అండ్ పి 500 సూచీ ఐదు శాతం పడిపోయింది, టెక్నాలజీ సూచీ నాస్ డాక్ 6 శాతం పడిపోయింది. జపాన్, హాంగ్ కాంగ్ మరియు యూరోప్లోని మార్కెట్లూ నష్టాలను చవిచూశాయి. ఈ సర్వత్రా నష్టాల వలన ప్రపంచంలోని 3,000 బిలియనేర్ల ఆస్తుల్లో మొత్తం 270 బిలియన్ డాలర్లను నష్టపోయారుఇక ప్రపంచ వ్యాప్తంగా నష్టపోయిన వారి జాబితా చూస్తేబీమార్క్ జుకర్బర్గ్ , జెఫ్ బిజోస్, ల్యారీ ఎలిసాన్, ఎలాన్ మస్క్, బర్నార్డ్ ఆర్నో, మైఖేల్ డెల్, ల్యారీ పేజీ, సెర్గీ బ్రిన్, జెన్సన్ హువాంగ్, . థామస్ పీటర్ఫి ప్రముఖులు.

ప్రపంచంలో అత్యంత ఖరీదైన బిలియనేర్లలో ఒకరిగా నిలిచిన మార్క్ జుకర్బర్గ్ 17.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. ఫేస్బుక్ ప్రొడక్ట్ మెటా యొక్క షేర్లు 9 శాతం పడిపోయాయి. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బిజోస్ 16 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. అమెజాన్ షేర్లు 9శాతం పడిపోయాయి.

## కుబేరులు కుదేల్ !

ట్రంప్తో సన్నిహిత సంబంధం పెంచుకున్న బిజోస్, గడచిన సంవత్సరం ట్రంప్కు సహాయం చేసిన వ్యక్తులలో ఒకరు. ఆరకిల్ వ్యవస్థాపకుడు ల్యారీ ఎలిసన్ 9.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని చూశారు. ఆరకిల్ షేర్లు 6 శాతం పడిపోయాయి. ఎలిసన్, బిజోస్ ,జుకర్బర్గ్లను కన్నా ఎంతో కాలం నుండే ల్యారి సన్ ట్రంప్ తో సన్నిహిత బంధాలు కలిగి ఉన్నారు. ప్రపంచంలోనే అతి ధనవంతుడిగా పరిగణించబడే ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. టెస్లా షేర్లు 5శాతం పడిపోయాయి. ఆయన కంపెనీ టెస్లా 2025లో 13శాతం అమ్మకాల క్షీణతను ప్రకటించిన తర్వాత, మార్కెట్ విలువ తగ్గింది. ఫ్రెంచ్ లగ్జరీ టైకూన్ బర్నార్డ్ ఆర్నో, గత ఏడాది వరకు ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, ఆయన కూడా 8.6 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. ఎల్ వి ఎమ్ హెచ్ షేర్లు 6శాతం పడిపోయాయి. ఆర్నో,ట్రంప్ కి గతం నుండే మద్ధతుగా ఉన్నారు. డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మైఖేల్ డెల్ 9.4 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. డెల్ టెక్నాలజీస్ షేర్లు 6శాతం పడిపోయాయి. గూగుల్ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ 4.6 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. గూగుల్ షేర్లు 4 శాతం పడిపోయాయి. సెమికండక్టర్లు తయారు చేసే న్విడియా కంపెనీ వ్యవస్థాపకుడు జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. డిస్కౌంట్ బ్రోకరేజ్ వ్యాపారం చేసే థామస్ పీటర్ఫి 4.1 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. వీరే కాకుండా ఆర్ హెచ్ ఫర్నిచర్ కంపెనీ,సి యీ ఓ గ్యారీ ఫ్రిడ్మాన్ నష్టపోయిన మొత్తం 37% అని చెప్పబడింది, తద్వారా ఆయన ఆస్తి 730 మిలియన్ డాలర్ల దాకా పడిపోయింది. అయితే ప్రపంచ మార్కెట్లలో ఈ స్థాయిలో అనిశ్చితి ఏర్పడినప్పటికీ, ట్రంప్కు పెద్దగా ప్రభావం లేకపోయింది. అతని ఆస్తి 40 మిలియన్ డాలర్లు తగ్గి 4.6 బిలియన్ డాలర్లుగా గా నిలిచింది. "ట్రంప్ మీడియా %ట% టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్" అనే కంపెనీ షేర్లు 3శాతం తగ్గాయి, ఇది మార్కెట్ పతనానికి తక్కువగా ప్రభావం చూపించింది. మొత్తం మీద , ఈ టారిఫ్ యుద్ధం ప్రపంచ బిలియనేర్లను పెద్దగా ప్రభావితం చేసింది.

ఈ టారిఫ్ యుద్ధం భారతదేశంలో కూడా పెద్ద స్థాయిలో ప్రభావం చూపింది. ముఖ్యంగా దిగుమతులపై పెరిగిన ధరలు, ప్రపంచ మార్కెట్లో అస్థిరత, మరియు అమెరికా, చైనా వంటి ప్రధాన వాణిజ్య భాగస్వాములతో సంబంధాల పతనం భారత బిలియనేర్లను ప్రభావితం చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు ముకేశ్ అంబానీ 7.5 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. రిలయన్స్ షేర్లు 4శాతం పడిపోయాయి. హిందుస్థాన్ యూనిలివర్ సీఈఓ శివ్ నాగీ 5.2 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. ఈ కంపెనీ సాధారణంగా సామాన్య ప్రజల అవసరాలకు సంబంధించిన వస్తువుల్ని తయారు చేస్తూ, విదేశీ మార్కెట్లలోనూ బాగా వ్యాపారం చేస్తుంది. అయితే టారిఫ్ల వలన వారి లాభాల్లో తగ్గుదల వచ్చింది. జీ ఎంటర్టైన్మెంట్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర 4.8 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. టారిఫ్ల వల్ల విదేశీ ఇన్వెస్టర్లు తగ్గిపోయినప్పటికీ, మీడియా కంపెనీని నిలబెట్టే కృషి చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ వ్యవస్థాపకుడు ధీరజ్ మాల్యా 3.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. విమానయాన పరిశ్రమకు టారిఫ్ల వల్ల మరింత ఆటంకం కలిగింది, ముఖ్యంగా విదేశీ విమానయాన సంస్థలతో ఉన్న పోటీ పెరిగింది. పతంజలి ఆయుర్వేద వ్యవస్థాపకుడు రామ్ దేవ్ 3.5 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. పతంజలి చట్టసంబంధంగా దేశీయంగా బాగా వృద్ధి చెందినప్పటికీ, విదేశీ వాణిజ్యంపై పెరిగిన టారిఫ్లు వారి వ్యాపారాన్ని ప్రభావితం చేశాయి. భారతి ఎయిర్టెల్ వ్యవస్థాపకుడు సునీల్ ముత్తాలి 2.8 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. టారిఫ్ల వలన ప్రపంచ నెట్వర్క్ వ్యాపారం కూడా ప్రభావితం అయ్యింది, భవిష్యత్తులో పెద్దగా మార్కెట్ వృద్ధి చేయడం కష్టంగా మారింది. అదాని గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదాని 5.1 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. అదాని గ్రూప్ ఆధ్వర్యంలోని పలు కంపెనీల షేర్లు తగ్గడంతో ఆయన ఆస్తి కూడా పడిపోయింది.

అదిత్య బిర్లా గ్రూప్ వ్యవస్థాపకుడు కుమార్ మంగలాం బిర్లా 4.2 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. ఆయన ఆధ్వర్యంలోని కంపెనీలు, ముఖ్యంగా సిమెంట్, టెలికమ్యూనికేషన్ మరియు బంగారం వ్యాపారం, ప్రపంచ మార్కెట్లో సవాళ్లను ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి 3.6 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. భారతదేశంలోని టెక్నాలజీ రంగానికి, టారిఫ్ల వలన ప్రతికూల ప్రభావం కలిగింది, మరియు గ్లోబల్ కస్టమర్లలోని వృద్ధి తగ్గింది. బయోకాన్ వ్యవస్థాపకుడు కేశవ్ రావు 2.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని పొందారు. ఇదే శైలిలో ట్రంప్ కొనసాగితే కుబేరులే ట్రంప్ పై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించవచ్చు కూడా!

# చైనా అమెరికాను ఢీ కొట్టబోతుందా?

- అగ్రరాజ్యాన్ని మించి తన సామర్థ్యాన్ని పెంచుకుంటున్న డ్రాగాన్
- ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన శక్తిగా ఎదిగిన వైనం
- ప్రపంచంలో అతిపెద్ద దిగుమతిదారుగా మారిందిప్పుడు
- "మేడ్ ఇన్ చైనా 2025 పేరుతో అన్ని ప్రాంతాలకు విస్తరణ
- అటు విన్యంలో ఉన్నత సైనిక వ్యవస్థ ను రూపొందించింది



తేజస్వి
హైదరాబాద్

ట్రంప్ టారిఫ్ యుద్ధం మీద ప్రత్యక్షంగానే చైనా సమర శంఖాన్ని పూరిస్తోంది. ట్రంప్ విధానాల వల్ల అమెరికాతో పాటు ప్రపంచమంతా ఆర్థికంగా నష్టపోతూ ఉంటె ,ఇంకో పక్క చైనా మాత్రం బలంగానే అమెరికాని ఎదుర్కోవడానికి సిద్ధమవుతూ ఉంది. చైనా మరియు అమెరికా మధ్య శక్తి పోటీ ఇప్పటికీ ప్రపంచంలోని ప్రధాన రాజకీయ, ఆర్థిక, సైనిక వేదికలపై ప్రాముఖ్యత కల అంశంగా మారింది. 20వ శతాబ్దం మధ్యలో, అమెటరికా ప్రపంచంలో అగ్రగామి శక్తిగా ఉన్నప్పటికీ, 21వ శతాబ్దంలో చైనా తన ఆర్థిక, సైనిక, మరియు అంతర్జాతీయ ప్రభావంతో అమెరికాను మించి తన సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ప్రస్తుతం, చైనా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉన్నప్పటికీ, దీని ప్రభావం కూడా అన్ని రంగాల్లో పెరుగుతుంది. చైనా తన ఆర్థిక వ్యవస్థను 1970ల చివర నుండి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో సాంకేతికంగా మరియు ప్రామాణికంగా ఒక గణనీయ-ంమైన శక్తిగా మారింది. 1978లో డెంగ్ షియావొపింగ్ నాయకత్వంలో చేపట్టిన ఆర్థిక పరివర్తనలతో చైనా ప్రజాస్వామ్యాలు మరియు మార్కెట్ ఆర్థిక విధానాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. అప్పటివరకు, చైనా సామ్యవాద, ప్రభుత్వ ఆధిక్యత కలిగిన ఆర్థిక విధానాలపై ఆధారపడింది. చైనా ప్రస్తుతం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. ఐమ్యాక్ను దాటిన చైనా, 2025లో కూడా అగ్రరాజ్యం అగ్రశక్తిగా నిలవడం కోసం శ్రమిస్తుంది. చైనా, వివిధ రంగాలలో దోహదం చేసే అత్యంత శక్తిమంతమైన దేశంగా మారింది. 2010లో, చైనా ప్రపంచంలో అతిపెద్ద దిగుమతిదారుగా మారింది.

చైనాకు ఆర్థిక శక్తిలో ఉన్న ప్రధాన కారణం దాని తయారీ రంగం. ఈ దేశం ప్రపంచంలోనే అగ్రగామి తయారీదారుగా ఉంది. ఇక్కడ దిగుమతులకు సమీపంగా ఉత్పత్తి చేసే సామర్థ్యం, దానికి చెందిన సాంకేతికత, మరియు మెరుగైన మానవ వనరులు చైనాకు వ్యాపారంలో బలాన్ని ఇస్తున్నాయి. చైనా "మేడ్ ఇన్ చైనా 2025" కార్యక్రమం ద్వారా ప్రొడక్షన్ టెక్నాలజీ, ఆటోమొబైల్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, 5జి , కృత్రిమ మేధస్సు, రిన్యువబుల్ ఎనర్జీ వంటి కొత్త ప్రాంతాలలో అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. చైనాకు అత్యధిక ఉత్పత్తి సామర్థ్యం మరియు సాంకేతికత వినియోగం ఉంటుంది. చైనా ప్రపంచంలో పెద్ద శక్తిగా తయారైంది, 2025 లో ఉత్పత్తి, ఇన్నోవేషన్, తయారీ పరిశ్రమలో దూసుకెళ్లింది. ఈ ఆర్థిక శక్తి, ఆర్థిక పురోగతిని తెచ్చి, చైనా ప్రగతిని దారితీస్తుంది. హైపర్సోనిక్ టెక్నాలజీ, తదితర అత్యాధునిక యుద్ధ మార్గాలు, ఏరో స్పేస్ పరిశోధనలో చైనా కొత్త దారులు అన్వేషిస్తుంది. చైనా యొక్క సైన్యం , విమానాలు, సైనిక నౌకలు, మరియు అంతరిక్ష పరిశోధనను పెంచుకుంటోంది. అణు శక్తిలో, శక్తివంతమైన మిసైల్ వ్యవస్థలను చైనా అభివృద్ధి చేసింది. దీని ద్వారా, అమెరికా మాదిరిగానే, చైనా కూడా అధునాతన సాంకేతికతను ఉపయోగించి యుద్ధం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చైనా సైన్యం, జాతీయ భద్రత మరియు సాంకేతిక పరిశోధనను పెంచుకుంటోంది. చైనా ప్రపంచంలోనే అత్యంత పెద్ద సైనిక దళాన్ని కలిగి ఉంది. చైనా ఆర్మీ యొక్క శక్తివంతమైన అంశం మానవ వనరులే. 2,000,000 కంటే ఎక్కువ సైనికులతో చైనా యొక్క సైనిక వ్యవస్థ చాలా పెద్దది. అటు ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, తైవాన్, మరియు సౌత్ చైనా సముద్రం వంటి ప్రాంతాలలో చైనా తన సైనిక శక్తిని పెంచింది. వాస్తవానికి, సైనిక వ్యవస్థలకు మన్నిక మరియు సాంకేతికత క్రమంగా మెరుగుపడింది. జాతీయ భద్రతా సంస్కరణలు దేశంలో అమలు కావడంతో, చైనా మరింత బలంగా మారింది.

చైనా ప్రపంచవ్యాప్తంగా తమ ఆర్థిక శక్తిని పెంచుకోవడం కోసం "బెల్ట్ అండ్ రోడ్" ప్రాజెక్టు ని ప్రారంభించింది. ఇది చైనా దాదాపు 140 దేశాలతో తన వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా చైనా అనేక కొత్త ట్రేడింగ్ మార్గాలను, మౌలిక వసతులను మరియు నీటి మార్గాలను నిర్మించడం ద్వారా ప్రపంచంలో మరింత ప్రభావాన్ని పొందుతుంది. చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. చైనా వాణిజ్య సంబంధాలు, వాణిజ్య సంస్థల నుండి పెరుగుతున్న అగ్రదేశాలలో, వాణిజ్య వివరణ, భద్రతా అంశాలు మరియు అంతర్జాతీయ రాజకీయాలు కూడా ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకుంటోంది.

ఇంకో పక్క అమెరికా, ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ, 2025 నాటికి చాలాసార్లు గణనీయమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అమెరికా ప్రభుత్వ వ్యయం పెరిగింది, వ్యాపారాలతో ఉన్న వాణిజ్య లోటు అధికం అయింది, మరియు ఆర్థిక వృద్ధి కాస్త మందగించింది. ఆపై, అమెరికా అనేక వ్యతిరేక వాణిజ్య యుద్ధాలను ఎదుర్కొంటోంది, ముఖ్యంగా చైనాతో. అమెరికా నిధుల వృధా, పెద్ద స్థాయిలో అప్పులు, వడ్డీ రేట్లు పెరుగుతున్నప్పుడు, ఆర్థిక వ్యవస్థ మరింత నష్టపోతున్నది. అమెరికా యొక్క సైనిక శక్తి ప్రపంచంలో గొప్పగా ఉన్నప్పటికీ, కొన్ని పరిమితులూ ఉన్నాయి. ఒకటి, అమెరికా ప్రపంచ వ్యాప్తంగా అనేక సైనిక అక్షేక్షలు, విస్తారమైన సైనిక రంగంలో అభివృద్ధి చేయడం వల్ల, దాని శక్తి విస్తృతంగా ప్యాచైగా ఉంటుంది. అయితే, చైనాకు కేవలం ఆ దేశ పరిధి లో మాత్రమే అధిక శక్తి ఉంటుంది, మరియు ఈ ప్రాంతంలో తక్కువ దూరం కలిగి ఉండటం వల్ల, వేగంగా ప్రతిస్పందించగలదు. అమెరికా ఆంతరికంగా సాంకేతిక అభివృద్ధిలో ముందడుగు వేసినప్పటికీ, ప్రస్తుతం చైనా పెరుగుతున్న సాంకేతికతకు ఎదురుదెబ్బ వేస్తోంది. 2025లో, అమెరికా యొక్క జాతీయ అప్పు అంచనా ప్రకారం 32 ట్రిలియన్ డాలర్లు (32,000 బిలియన్ డాలర్లు)గా అంచనా వేయబడింది. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థలో చాలా పెద్ద మొత్తం, మరియు అమెరికా ప్రభుత్వం తన ఆర్థిక నిర్వహణలో ఉన్న లోటు, వడ్డీ చెల్లింపులు, సాంప్రదాయ వ్యయాల కారణంగా ఈ అంగీకారాలు పెరుగుతున్నాయి. 2025 నాటికి, చైనా యొక్క జాతీయ అప్పు అంచనా ప్రకారం 14 ట్రిలియన్ డాలర్లు (14,000 బిలియన్ డాలర్లు)గా అంచనా వేయబడింది.

ప్రస్తుత పరిస్థితుల్లో చైనా అమెరికాని ఎదుర్కోవడానికి భారత్ తో సహా అన్ని దేశాలతో మిత్రుత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ సందర్భంలో అమెరికాతో కయ్యానికి కాలు దువ్వడానికి చైనా రంగం సిద్ధం చేసుకుంటున్న వాతావరణం అయితే కనిపిస్తూనే ఉంది.

# స్టాలిన్ నిర్ణయం చారిత్రాత్మకం

- తమిళనాట జర్మన్ తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహ ఏర్పాటు
- దోపిడి వ్యవస్థను నిలువరించే ప్రజా పోరాటాలకు క్రాంతదర్శి
- 'కష్టజీవుల తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ తాత్వికత కు భేషైన గౌరవం
- ప్రజా వ్యతిరేక రాజకీయాలను సమూలంగా నేలమాలిగం కావాలి
- మార్క్స్ సిద్ధాంతాల ఆధారంగా అనేక మార్పులకు పునాది



జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని రూపొందించి ప్రపంచానికి అందించిన జర్మన్ తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ప్రతిష్టించనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ గత గురువారం శాసనసభలో ప్రకటించడం హర్షణీయం. ఆ విధంగా ఆయన చేసిన ప్రకటన సమతా సమాజ ఆకాంక్షకు ప్రతిబింబించింది అని చెప్పవచ్చు. హేతువాదానికి ప్రతీకగా నిలిచిన ద్రవిడ నేల తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని ప్రతిష్టించనుండడం నిజంగా గర్వించదగ్గ విషయం. నేడు దేశంలోని ప్రజలలో అసమానతలు సృష్టిస్తూ అసహనానికి గురిచేస్తున్న ప్రజా వ్యతిరేక రాజకీయాలను సమూలంగా నేలమాలిగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తమిళ నేలలో ద్రవిడ ఉద్య మం మరియు కమ్యూనిస్ట్ ఉద్యమాలు సమాంతరంగా ముందుకు కొన సాగుతూనే ఉన్నాయి. అందువలన సమష్టి పోరాటాల ద్వారా ఉద్యమిస్తే సమానత్వం సిద్ధించి సమ-సమాజం వికసిస్తుంది అని చెప్పవచ్చు. ఈ తరుణంలో ఎం.కె.స్టాలిన్ ద్రవిడ సిద్ధాంతంతో పాటు మార్క్సిస్ట్ సిద్ధాంతానికి ఎనలేని ప్రాధాన్యతని కల్పిస్తూ ఆ దిశగా ముందుకు సాగడం ప్రశంసనీయం.

"ప్రపంచ చరిత్ర గతిని మార్చిన కొద్ది మంది వ్యక్తులలో కార్ల్ మార్క్స్ ప్రముఖ మేటివ్యక్తిగా ఉన్నారు. ఆయన అందించిన సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా విప్లవాలకు దారితీశాయి. ప్రపంచం ఇప్పటివరకు ఆయన సిద్ధాంతాల ఆధారంగా అనేక మార్పులకు పునాదిగా నిలిచాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి, పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప' అనే గొప్ప నినాదాన్ని కార్ల్ మార్క్స్ అందించి ప్రపంచ కార్మికులందరికీ ఉద్బోధ చేసి బాసటగా నిలిచారు. ఆయన గొప్ప విజనరీ కల తాత్వికుడు. కార్మికులు గెలవడానికి ఒక ప్రపంచం ఉంది అనే విశ్వాసాన్ని కూడా ఆయన కలిగించడంలో సఫలమయ్యారు" అని ఎం.కె.స్టాలిన్ అసెంబ్లీ సాక్షిగా కార్ల్ మార్క్స్ చేసిన కృషిని ప్రశంసించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ విధంగా ఆయన అసెంబ్లీలో కార్ల్ మార్క్స్ కృషిని ప్రశంసించడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోయింది అని చెప్పవచ్చు.

'భారతదేశంలో గతంలో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికిని, సామాజిక - రాజకీయ పరిస్థితులు ఏమాత్రం మారనప్పటికిని భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో దేశం ఆయా సామాజిక - రాజకీయ మార్పులకు ఆలంబనగా నిలిచి అందరికీ ఆదర్శ నమూనా గా ఉద్ధరించబడనుంది' అని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రత్యేకంగా కార్ల్ మార్క్స్ను ఉటంకిస్తూ పేర్కొనడాన్ని సునిశితంగా గమనిం చవచ్చు.

'భారతదేశం గురించి ఎవరూ రాయని సమయంలో దేశం గురించి విషయ విస్తృతంగా సరైన రీతిలో కార్ల్ మార్క్స్ గ్రంథస్థం చేశారు. కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఎంగెల్స్ రాసిన కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోను 1931 లో పెరియార్ (ఇ.వి.రామసామి) ప్రత్యేకంగా తమిళంలోకి అనువదించి ప్రచురించారు' అని స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తు చేయడం గమనార్హం.

కార్ల్ మార్క్స్ జీవించి ఉన్న కాలంలోనే ప్రఖ్యాత లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు కొనసాగడాన్ని గమనించవచ్చు. వంద సంవత్సరాల క్రితం ట్రేడ్ యూనియన్ ఉద్యమం బాగా అభివృద్ధి చెందిన చెన్నై నగరంలో కష్టజీవుల తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని తమిళనాడు ప్రభుత్వం అధికారికంగా నేడు ప్రతిష్టించబూనడం అన్ని విధాలుగా సముచితంగా ఉంటుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అందువలన ఈ క్రమంలోనే ఈ ద్రవిడ నమూనా తమిళనాడు ప్రభుత్వం 'కష్టజీవుల తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ తాత్వికతను సమున్నతంగా గౌరవించాలి' అనే దానికి అత్యధిక ప్రాధాన్యాన్ని కల్పించడం శుభపరిణామం. అంతిమంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కష్టజీవుల తత్త్వవేత్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించే విధంగా సముచిత నిర్ణయాన్ని తీసుకొని ఆ దిశగా ముందుకు సాగడం తమిళ రాజకీయాలలో చారిత్రాత్మకంగా నిలిచిపోనుంది అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఏది ఏమైననూ 'చెన్నైలో ప్రతిష్టింపబోయే ఈ కార్ల్ మార్క్స్ విగ్రహం దోపిడి వ్యవస్థను

# గవర్నర్ అతిక్రమణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు

డా. ముచ్చుకోట. సురేష్ బాబు 9989988912

తమిళనాడుకు చెందిన పది బిల్లులకు రాజ్యాంగ విరుద్ధంగా ఆమోదం తెలపకుండా నిలిపివేసినందుకు తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. నెలల తరబడి రాజకీయ మరియు చట్టపరమైన తగాదాల తర్వాత వచ్చిన ఈ తీర్పు, గవర్నర్ అధికారం పరిధిని సరిహద్దులను స్పష్టంగా నిర్వచించడం ద్వారా భారతదేశ సమాఖ్య నిర్మాణంలో ఒక ముఖ్యమైన తీర్పుగా అభివర్ణించవచ్చు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదు ల ను బలోపేతం చేసే నిర్ణయాత్మక తీర్పు. తమిళనాడు శాసన సభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలిపే బదులు గవర్నర్ రవి వాటిని రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయడంతో వివాదం ప్రారంభమైంది - ఈచర్యను కోర్టు "తప్పు మరియు చట్టవిరు ద్ధం' 'గా భావించింది. ఇది ఎన్నికైన అసెంబ్లీ ఇష్టాన్ని రాజ్యాంగ విరుద్ధమైన వీటో గా పరిగణించి, పరిష్కారం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. న్యాయమూర్తులు జె.బి. పార్దివాలా మరియు ఆర్. మహదేవన్లతో కూడిన ధర్మాసనం ఈ మైలురాయి తీర్పు ఇచ్చారు. గవర్నర్ తన రాజ్యాంగ అధికారాన్ని అతిక్రమించారని తీర్పు చెప్పింది, ఆర్టికల్ 200 ప్రకారం బిల్లు సమర్పించబడినప్పుడు కేవలం మూడు ఎంపికలు మాత్రమే అందిస్తుంది అది సమ్మతిని మంజూరు చేయడం, సమ్మతిని నిలిపివేయడం (పునఃపరిశీలన కోసం దానిని తిరిగి ఇవ్వవలసిన బాధ్యతతో), లేదా దానిని రాష్ట్రపతికి రిజర్వ్ చేయడం - కానీ మొదటి సందర్భంలో, పునఃపరిశీలన తర్వాత కాదు. తిరిగి ఆమోదించబడిన బిల్లును గణనీయంగా మార్చకపోతే, గవర్నర్కు దానిని మళ్ళీ నిరోధించే అధికారం లేదని కోర్టు నొక్కి చెప్పింది. కోర్టు ఆర్టికల్ 142ని - "పూర్తి న్యాయం"ని నిర్ధారించే దాని అధికారాన్ని - ఉపయోగించి 10 బిల్లులను "సమ్మతించినదిగా" ప్రకటించే అసాధారణ చర్య తీసుకుంది, గవర్నర్ అడ్డంకిని సమర్థవంతంగా దాటవేసింది. ఈ జోక్యంతో ఇప్పుడు సంక్షేమం, విద్య పాలనపై కీలక చట్టం మరింత ఆలస్యం లేకుండా అమల్లోకి రాగలదని నిర్ధారిస్తుంది. ఈ తీర్పు భవిష్యత్తులో దుర్వినియోగాన్ని నివారిం చడానికి కీలకమైన ఉదాహరణలు కూడా నిర్దేశిస్తోంది. మంత్రిమండలి సలహాపై సమ్మతి మంజూరు చేసేటప్పుడు గవర్నర్లు ఒక నెలలోపు చర్య తీసుకోవాలి. అనుమతి ఇవ్వకుండా నిలిపివేస్తే, స్పష్టమైన కారణాలతో మూడు నెలల్లోపు బిల్లులను తిరిగి ఇవ్వాలి. గణనీయమైన మార్పులు చేయకపోతే వారు పునఃపరిశీలన తర్వాత బిల్లులను నిరవధికంగా రాష్ట్రపతికి రిజర్వ్ చేయలేరు. పంజాబ్, కేరళ పశ్చిమ బెంగాల్లలో కూడా ఇలాంటి ఘర్షణలు తలెత్తినందున ఈ తీర్పు జాతీయ ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఇక్కడ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు గవర్నర్లు కేంద్రానికి రాజకీయ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు కఠినమైన హెచ్చరిక - గవర్నర్లు అడ్డంకులుగా కాకుండా "స్నేహితులు, తత్వవేత్తలు, మార్గదర్శకులు"గా పనిచేయాలి - అప్పటి ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పంజాబ్ గవర్నర్కు 2023లో ఇచ్చిన హెచ్చరిక అలాగే మును పటి హెచ్చరికలను ప్రతిధ్వనిస్తుంది. ఎన్నికైన ప్రభుత్వాలు - ఎన్నుకోబడని నియామకాలు కాదు - విధానాన్ని నిర్ణయిస్తాయని నిర్ధారిస్తూ న్యాయ నిపుణులు ఈ తీర్పును సమాఖ్యవాదానికి విజయంగా ప్రశంసించారు. శాసనసభ సంకల్పం యొక్క ఆధిపత్యాన్ని పునరుద్ఘాటించడం ద్వారా, సుప్రీంకోర్టు స్పష్టమైన సందేశాన్ని పంపింది. రాజ్యాంగ కార్యాలయాలు ప్రజాస్వామ్యాన్ని సమర్థించాలి, దానిని అణగదొక్కకూడదు. తమిళనాడులో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులు చివరకు చట్టంగా మారడంతో, ఈ తీర్పు కార్యనిర్వాహక అతిక్రమణకు వ్యతిరేకంగా ఒక రక్షణ కవచంగా నిలుస్తుంది. భారతదేశ ప్రజాస్వామ్యంలో, వారి ప్రతినిధుల ద్వారా వ్యక్తీకరించబడిన ప్రజల ఆదేశం ఎల్లప్పుడూ విజయం సాధించాలని గుర్తు చేస్తుంది. ప్రజాస్వామ్యంలో, తమిళనాడు రాజ్యాంగ తుఫాను చెలరేగింది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది బిల్లులు, గవర్నర్ ఆర్.ఎన్. రవి చేతుల్లో చిక్కుకున్నాయి - నవంబర్ 2023లో, ఆమోదం ఇవ్వడానికి బదులుగా రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ చర్య ఆగ్రహాన్ని రేకెత్తించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధుల సంకల్పంతో తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ తన రాజ్యాంగ పరిధులను అతిక్రమించారని వాదిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. న్యాయమూర్తులు జె.బి. పార్దివాలా ఆర్. మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఒక మైలురాయి తీర్పును వెలువరించింది. గవర్నర్ చర్యలు "తప్పు మరియు చట్టవిరుద్ధం" అని కోర్టు ప్రకటించింది. దృఢమైన చేతితో, న్యాయమూర్తులు బిల్లుల రిజర్వేషన్ను మాత్రమే కాకుండా, రాష్ట్రపతి తీసుకున్న తదుపరి చర్యలను కూడా పక్కన పెట్టారు. ఈ తీర్పు రాజ్యాంగబద్ధమైన కట్టుబాటు అని నిపుణులు వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు కేవలం చట్టపరమైన దిద్దుబాటు కంటే ఎక్కువ - ఇది ప్రజాస్వామ్య సూత్రాల పునరుద్ఘాటన అని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు, జాగ్రత్తగా రూపొందించిన తీర్పులో, గవర్నర్ "సంపూర్ణ వీటో" అనే భావనను తొలగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్కు మూడు ఎంపికలు ఉన్నాయి:ఒకటి - సమ్మతిని మంజూరు చేయండి, రెండు - సమ్మతిని నిలిపివేయండి (కానీ పునః పరిశీలన కోసం దాన్ని అసెంబ్లీకి తిరిగి ఇవ్వాలి) మూడు - దానిని రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయండికానీ పునఃపరిశీలన తర్వాత కాదు, మొదటి సందర్భంలో. బిల్లులను శాసనసభ తిరిగి ఆమోదించిన తర్వాత వాటిని రిజర్వ్ చేయడం ద్వారా గవర్నర్ తప్పు చేశారు. తిరిగి అమలు చేయబడిన బిల్లు గణనీయంగా భిన్నంగా ఉంటే తప్ప, దానిని మళ్ళీ నిరోధించే అధికారం గవర్నర్కు లేదని కోర్టు అభిప్రాయపడింది.

**కోర్టు కఠినమైన సందేశం :** భారతదేశం అంతటా గవర్నర్లు స్వయం ప్రతిపత్తి అధికార కేంద్రాలు కాదని, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు కట్టుబడి ఉన్న రాజ్యాంగ కార్యనిర్వాహకులు ఇది గుర్తు చేసింది. "గవర్నర్ ప్రజల అభీష్టానికి తగిన గౌరవం తో వ్యవహరించాలి" అని ధర్మాసనం ప్రకటించింది. "గవర్నర్ ఒక స్నేహితుడిగా, తత్వవేత్తగా మార్గదర్శి అయి ఉండాలి - అడ్డంకులు ప్రతిబంధకాలు కలిగించేవాడు కాదు."గవర్నర్లు ఈ క్రింది వాటిని తప్పక పాటించాలని తీర్పు నొక్కి చెప్పింది, రాజకీయ జోక్యాన్ని నివారించండి, శాసన సభ ఆదేశాలను గౌరవించండి, త్వరితంగా చర్య తీసుకోండి ంసాధారణ నిర్ణయాల కోసం ఒక నెల లోపు మంత్రివర్గ సలహాకు వ్యతిరేకంగా సమ్మతిని నిలిపివేస్తే మూడు నెలల్లోపు ఖచ్చితంగా అమలుపరచాలి. అసాధారణ చర్యలో భాగంగా , కోర్టు ఆర్టికల్ 142 ను - "పూర్తి న్యాయం" చేసే దాని అధికారాన్ని - ఉపయోగించుకుంది, పది బిల్లులను "సమ్మతించబడినవిగా పేర్కొంది" . గవర్నర్ చర్యలు కోర్టు మునుపటి తీర్పుల పట్ల గౌరవం లేకపోవడం అని బెంచ్ వ్యాఖ్యానించింది, ఇలాంటి జాప్యాలను ఖండించిన పంజాబ్ గవర్నర్ కేసును ప్రస్తావిస్తూ. భవిష్యత్ గవర్నర్లకు హెచ్చరిక జారీ చేసింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను ఉటంకిస్తూ రాజ్యాంగ నైతికత ను గుర్తు చేస్తూ తీర్పు ముగిసింది. "రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేసేవారు మంచివాడు కాకపోతే, అది చెడ్డదని నిరూపించబడుతుంది. గవర్నర్లు ప్రజాస్వామ్యాన్ని సమర్థించాలి, దానిని అణగదొక్కకూడదు అని కోర్టు నొక్కి చెప్పింది. గవర్నర్లు ఉత్ప్రేరకాలు గా ఉండాలి, అడ్డంకులు కాదు. ఈ తీర్పు తమిళనాడులో ఉపశమనం కలిగించింది,

# మిల్క్ లేన్ తో చేతులు కలిపిన మిల్కీ మిస్ట్

స్నేటెర్రా యొక్క పాడి, పశువుల మేత వ్యాపార సంస్థ అయిన మిల్క్లేన్, మిల్కీ మిస్ట్ యొక్క విస్తరిస్తున్న ఉత్పత్తి శ్రేణికి అధిక-నాణ్యత, 100% మూలం గుర్తించదగిన (ట్రేసబుల్) పాలను సుస్థిరదాయకంగా సరఫరా చేయడానికి భారతదేశంలోని అత్యంత వినూత్నమైన పాల బ్రాండ్లలో ఒకటైన మిల్కీ మిస్ట్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. మిల్క్లేన్ తన పటిష్ఠ రైతుల నెట్వర్క్, కఠిన మైన నాణ్యత నియంత్రణను ఉపయోగించి ప్రీమియం పాలను సరఫరా చేస్తుంది. మరో వైపున మిల్కీ మిస్ట్ తన అధునాతన ప్రాసెసింగ్ టెక్నాలజీని, మార్కెట్ పరిధిని ఉపయోగించి అత్యుత్తమ పాల ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సహకారం ముడి పాల నాణ్యత, సరఫరా గొలుసు పారదర్శకత, కార్యాచరణ సామర్థ్యం వంటి కీలకమైన పరిశ్రమ సవాళ్లను పరిష్కరిస్తుంది. అంతిమంగా రైతులు, వినియోగదారులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి మిల్క్లేన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ శర్మ మాట్లాడుతూ, "మిల్కీ మిస్ట్తో మా భాగస్వామ్యం పాడి పరిశ్రమలో పారదర్శకత, సుస్థిరత్వం, రైతు మద్దతు కోసం మా ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. తన విస్తరిస్తున్న విలువ-ఆధారిత పాల పోర్ట్ఫోలియో కోసం 100% ఎండ్-టు-ఎండ్ ట్రాక్ చేయగల, అధిక-నాణ్యత ప్రీమియం పాల సరఫరాతో మిల్కీ మిస్ట్కు మద్దతు ఇవ్వాలని మేం లక్ష్యంగా పెట్టు కున్నాం. పాడి రంగం అస్థిరమైన కొవ్వు, ఎస్ఎన్ఎఫ్ స్థాయిలు, యాంటీబయాటిక్ కాలుష్యం, అఫ్లాటాక్సిన్ ప్రమాదాలతో పోరాడుతోంది. ఇవి ఉత్పత్తి నాణ్యత, భద్రతను ప్రభావితం చేస్తాయి. మిల్క్లేన్ ఈ సవాళ్లను సాంకేతికతతో నడిచే విధానంతో పరిష్కరిస్తుంది. అని అన్నారు.

బ్రెయిన్ క్యాన్సర్ చికిత్సలో

## కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి వర్సిటీ పరిశోధన



మెదడు క్యాన్సర్ కు సంబంధించి అత్యంత తీవ్రమైన మరియు ప్రాణాంతక రూపమైన గ్లియోబ్లాస్టోమా మల్టీఫార్మ్ (జిబిఎం) కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఒక ముఖ్యమైన పురోగతిని సాధించినట్లు కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వెల్లడించింది. కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బయోటెక్నాలజీ పరిశోధకురాలు సాహితీ చామర్తి, మెదడు క్యాన్సర్ చికిత్సకు దోహదపడే ఒక మార్గదర్శక ఆవిష్కరణను చేశారు. చాలా కాలంగా వైద్య సమాజానికి ఒక ముఖ్యమైన సవాలును జిబిఎం విసిరింది, రోగులు సాధారణంగా రోగ నిర్ధారణ తర్వాత 13 నుండి 15 నెలల వరకు మాత్రమే బతికి ఉంటారు. కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బయోటెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. జానకి రామయ్య మార్గదర్శకత్వంలో, శ్రీమతి సాహితి యొక్క పరిశోధన ఒక విప్లవాత్మక డ్యూయల్-డ్రగ్ థెరపీ ద్వారా కొత్త ఆశను తీసుకువచ్చింది.

కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ "కెఎల్ఈఎఫ్ వద్ద తమ లక్ష్యం విద్యా జ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా మానవ జీవితాలను మెరుగుపరచడానికి ప్రత్యక్షంగా దోహదపడే పరిశోధనలను ప్రోత్సహించటం. ఇలాంటి మార్గదర్శక పరిశోధన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము, ఇది సమాజానికి శ్రేష్ఠత మరియు అర్థవంతమైన సహకారాల పట్ల మా అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. నిరంతర పరిశోధన , ఆవిష్కరణల ద్వారా, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవన నాణ్యతను పెంచే పరిష్కారాలను అభివృద్ధి చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు.

# భారీ లాభాల్లో సూచీలు.. సెన్సెక్స్ 1600 పాయింట్లు పైకి

ముంబయి: ట్రంప్ టారిఫ్ దెబ్బతో గత సెషన్లో కుప్ప కూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. టారిఫ్ల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈసారి ఆర్బీఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 1600 పాయింట్లకు పైగా లాభాల్లో కొనసాగుతుండగా.. నిఫ్టీ 22,600 ఎగువకు చేరింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.50 లక్షల కోట్లు పెరిగింది.మధ్యాహ్నం 12.50 గంటల సమయానికి సెన్సెక్స్ 1600 పాయింట్ల లాభంతో 74,744.86 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 492 పాయింట్ల లాభంతో 22,654.10 వద్ద కొనసాగుతోంది. కన్జూమర్ డ్యూరబుల్ ఇండెక్స్ 3 శాతం, మెటల్, రియల్టీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు 2 శాతం మేర లాభాల్లో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్క్యాప్ 100, నిఫ్టీ స్మాల్క్యాప్ 100 సైతం 2 శాతానికి పైగా లాభాల్లో ఉన్నాయి. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 10.2 శాతం మేర క్షీణించి 20.47కు పరిమితమైంది. బీఎస్ఈ సెన్సెక్స్లో అన్ని షేర్లూ లాభాల్లో కొనసాగుతున్నాయి. టైటాన్, ఇన్ఫోసిస్, ఎల్అండ్టీ, జొమాటో, ఎస్బీఐ షేర్లు ప్రధానంగా రాణిస్తున్నాయి.




**అమెరికాతో అమీతుమీకి చైనా మార్కెట్లు సిద్ధం..?**

ఇక, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా మంగళవారం కోలుకున్నాయి. జపాన్ నిక్కీ 5.68 శాతానికి పైగా లాభాల్లో ట్రేడవుతుండగా.. హాంగ్కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభాల్లో ఉన్నాయి. అటు అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. డోజోన్స్ 0.91శాతం, ఎస్అండ్పీ సూచీ 0.23శాతం కుంగాయి. నాస్డాక్ మాత్రం 0.10శాతం లాభంతో రాణించింది. మంగళవారం నాటి సెషన్లో యూఎస్ మార్కెట్లు కూడా లాభపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నాయి.

**కారణాలు ఇవీ.. :** సుంకాలపై చర్చకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయని ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది. ట్రంప్ కూడా కాస్త వెనక్కి తగ్గుతారనే అంచనాలున్నాయి. దీనివల్ల వాణిజ్య యుద్ధ ఆందోళనలు తగ్గుతాయనే సంకేతాలు సూచీల సెంటిమెంట్ను బలపర్చాయి.

చైనా, వియత్నాం తదితర దేశాలతో పోల్చితే ట్రంప్ సుంకాల వల్ల కలిగే నష్టం మనదేశానికి తక్కువనే అంచనాలు మదుపర్ల ఆందోళనలకు కాస్త ఊరటనిచ్చాయి.

అటు ముడిచమురు ధర తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ల ర్యాలీకి ఓ కారణంగా మారింది. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి.

ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బుధవారం (ఏప్రిల్ 9న) నిర్ణయాలు వెలువడనున్నాయి. 25 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా దేశీయంగా వృద్ధికి ఊతం లభిస్తుందని మదుపర్లు భావిస్తున్నారు.

అమెరికాలో 10 ఏళ్ల బాండ్ల రాబడులు కూడా ఫిబ్రవరితో పోలిస్తే 4.5 శాతం నుంచి 4.14 శాతానికి తగ్గాయి. 2 ఏళ్ల బాండ్ల రాబడులు సైతం 3.715 శాతానికి పడిపోయాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ 102.92కి తగ్గడం వంటివి భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు పాజిటివ్గా మారాయి.

## చేతులు కలిపిన మహావీర్ హాస్పిటల్ - టెంపెస్ట్ అడ్వర్టైజింగ్



హైదరాబాద్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఉద్దేశపూర్వకంగా గుర్తుచేసుకుంటూ, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్, మహావీర్ హాస్పిటల్ సహకారంతో, బేగంపేటలోని తన కార్యాలయ ప్రాంగణంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ చొరవలో మహావీర్ హాస్పిటల్ నుండి వైద్యులు, నర్సులు మరియు వైద్య సిబ్బందితో కూడిన అంకితభావంతో కూడిన బృందం రక్తపోటు, గ్లూకోజ్ స్థాయిలు, ఆక్సిజన్ సంతృప్తత, హృదయ స్పందన రేటు, బరువు మరియు ఉష్ణోగ్రత పర్యవేక్షణతో సహా ముఖ్యమైన ఆరోగ్య తనిఖీలను నిర్వహించింది. క్రమరహిత రీడింగ్లు ఉన్న వ్యక్తులకు వారి ఆరోగ్యాన్ని బాగా అర్థం చేసుకోవడానికి మరియు నిర్వహించడానికి సహాయపడటానికి వైద్య సలహా కూడా ఇవ్వబడింది. ఆరోగ్య శిబిరం ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను పొందింది, ఆరోగ్యం ఎప్పుడూ వెనుకబడి ఉండకూడదని మరియు కొన్నిసార్లు, ఒక సాధారణ తనిఖీ మేల్కొలుపు కాగలదని అందరికీ గుర్తు చేసింది.

## సామ్సంగ్ కార్డ్లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ విడుదల



గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈ నెలలో జరిగిన 'వెల్కమ్ టు బెస్పోక్ ఏఐ గ్లోబల్ ఈవెంట్'లో ఆవిష్కరించబడిన, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కార్డ్లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నేడు వెల్లడించింది. మెరుగు పరచబడిన ఏఐ క్లీనింగ్ మోడ్ 2.0 మరియు అధునాతన హెపా వడపోత వ్యవస్థను కలిగి ఉన్న ఈ తాజా ఆవిష్కరణ, స్మార్ట్ హోమ్ క్లీనింగ్ ఉపకరణాలలో సామ్సంగ్ నాయకత్వంపై నిర్మించబడింది. "ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మోడల్ను విడుదల చేయటం ద్వారా కార్డ్లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ విభాగంలో సామ్సంగ్ తమ తదుపరి స్థాయి ఆవిష్కరణ సామర్థ్యం నిరూపించింది" అని సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్ వద్ద డిజిటల్ ఉపకరణాల వ్యాపారం కోసం ఆర్ & డి బృందం అధిపతి మరియు ఈవి పి జియోంగ్ సీయుంగ్ మూన్ అన్నారు. "ప్రపంచంలో మొట్టమొదటి యుఎల్ ధృవీకరించబడిన, ఏఐ -శక్తితో కూడిన కార్డ్లెస్ స్టిక్ వాక్యూమ్ క్లీనర్ అయిన బెస్పోక్ జెట్ ఏఐ మునుపటి విజయాన్ని ఆధారంగా చేసుకుని విడుదల చేసిన ఈ కొత్త మోడల్ ప్రపంచ మార్కెట్లో నిజమైన గేమ్ ఛేంజర్ అవుతుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

# నూతన శ్రేణి డిజైనర్ ఫినిష్ లను ఆవిష్కరించిన బిర్లా ఓపస్ పెయింట్స్

ముంబయి : ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్, భారతదేశంలో ప్రీమియం ఇంటీరియర్ డిజైనింగ్ను మార్చే రెండు ప్రత్యేకమైన, భవిష్యత్తుకు అనుగుణమైన కొత్త మరియు వినూత్నమైన డిజైనర్ ఫినిష్ శ్రేణిని విడుదల చేసింది. లగ్జరీని పునర్నిర్వచించేలా రూపొందించిన ఈ నూతన శ్రేణి, తమ ఫ్రాంచైజీ స్టోర్లతో పాటు కంపెనీ యాజమాన్యంలోని కంపెనీ నిర్వహించే ఎక్స్పీరియన్స్ స్టోర్స్- బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోలను ప్రారంభించడం ద్వారా బ్రాండ్ తన రిటైల్ పాదముద్రను విస్తరించుకుంటోంది. ఇది వినియోగదారులు డిజైనర్ ఫినిష్ శ్రేణిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.

ఈ అద్భుతమైన శ్రేణి రెండు కలెక్షన్లను పరిచయం చేస్తోంది: డ్రీమ్ కలెక్షన్ మరియు టైమ్లెస్ కలెక్షన్. ఇవి ప్రతి ఒక్కటి ప్రకృతి-ప్రేరేపిత చక్కదనాన్ని, అత్యాధునిక సాంకేతికత విభిన్న మిశ్రమాన్ని అందిస్తాయి.

వీటి విడుదల నేపథ్యంలో బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గేవ్ మాట్లాడుతూ, "బిర్లా ఓపస్ పెయింట్స్లో, నేటి వినియోగదారులు కేవలం ఉత్పత్తుల కన్నా ఎక్కువ కోరుకుంటున్నారని మేము అర్థం చేసుకున్నాముబీ వారు ప్రయోజనం, విలువను ప్రతిబింబించే అనుభవాలను, ఉత్పత్తులను



కోరుకుంటున్నారు. అధునాతన డిజైన్ సాంకేతికత, స్థిరమైన పరిష్కారాలతో సృజనాత్మకతను పునర్నిర్వచించడమే కాకుండా, ఇంటీరియర్ లగ్జరీలో కొత్త ప్రమాణాలను కూడా సెట్ చేయడమే మేము లక్ష్యంగా నిర్దేశించుకున్నాము. భారతదేశం వ్యాప్తంగా, మా పెయింట్ స్టూడియో, ఫ్రాంచైజీ స్టోర్లను ప్రారంభించడం వెనుక, ప్రకృతి సౌందర్యం మరియు ఇటాలియన్ కళాత్మకత నుంచి ప్రేరణ పొందిన ఈ అద్భుతమైన ఫినిషింగ్లను మేము ఇప్పుడు వినియోగదారులకు అందిస్తున్నాము. ఇది కచ్చితంగా మీ ఇంటికి విలాసవంతమైన టేస్ట్ అందిస్తుంది" అని వివరించారు.

## స్వరాజ్ ట్రాక్టర్ బ్రాండ్ అంబాసిడర్ గా ధోని




మొహాలి : ప్రముఖ బ్రాండ్ మరియు మహీంద్రా గ్రూప్ లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్, దిగ్గజ క్రికెటర్ మరియు నమ్మకమైన కస్టమర్ ధోనితో తన భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నట్లు గర్వంగా ప్రకటించింది. వినూత్నమైన మరియు విశ్వసనీయమైన యాంత్రీకరణ పరిష్కారాలతో భారతీయ రైతులకు సాధికారత కల్పించడంలో స్వరాజ్ నిబద్ధతను ఈ నిరంతర సహకారం ప్రతిబింబిస్తుంది. రైతుగా అతని వ్యక్తిగత అనుభవం మరియు వ్యవసాయంతో లోతుగా పాతుకుపోయిన సంబంధాలు అతన్ని బ్రాండ్కు ఆదర్శవంతమైన అంబాసిడర్గా చేశాయి. ధోనీ ప్రభావం స్వరాజ్ ఉనికిని పెంచడమే కాకుండా ఆధునిక, సాంకేతికతతో నడిచే వ్యవసాయ పద్ధతులను స్వీకరించడానికి తరతరాలుగా రైతులను ప్రేరేపించింది. ఈ భాగస్వామ్యం భారతదేశ వ్యవసాయ సమాజం విశ్వసించే విలువలకు కట్టుబడి ఉండగా యువత మరియు ప్రగతిశీల రైతులను సాధికారత చేయడంపై స్వరాజ్ దృష్టిని నొక్కి చెబుతుంది.

తన ఆలోచనలను ధోని పంచుకుంటూ , "వ్యవసాయం నాకు కేవలం అభిరుచి మాత్రమే కాదు-అది ఒక జీవన విధానం. స్వరాజ్ నా వ్యవసాయ ప్రయాణంలో నమ్మకమైన భాగస్వామి, సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడంలో నాకు సహాయం చేస్తోంది. రైతుల జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి మరియు భారతీయ వ్యవసాయ పురోగతికి దోహదపడే బ్రాండ్తో కలిసి పనిచేయడం నాకు గర్వంగా ఉంది." అని అన్నారు.

# 11న లయన్స్ గేట్ ప్లేలో రాచరికం




అయ్యే హై-స్టేక్స్ తెలుగు పొలిటికల్ డ్రామా రాచరికంతో ఆశయం, అధికారం మరియు క్రూర మైన రాజకీయాల పట్టుదలతో కొనసాగే కథనంలో లీనం అయ్యేందుకు సిద్ధం అవ్వండి. సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ మరియు అప్సర రాణి నటించారు. ఇది 1980వ దశకంలో రాచకొండ నేపథ్యంలో జరిగే ఉత్కంఠభరితమైన కథ ఇది. తోబుట్టువులైన భార్గవి రెడ్డి (అప్సర రాణి) మరియు వివేక్ రెడ్డి (వరుణ్ సందేశ్) జీవితాలల్లో జరిగిన ఘట్టాల ఇతివృత్తమే రాచరికం. వారు తమ రాజకీయ వారసత్వాన్ని తీర్చిదిద్దేందుకు పోరాడుతుండగా, అధికారం కోసం ధర చెల్లించాల్సిన ప్రపంచంలో వీరి ప్రయాణం ఉంటుంది. వారు పైకి ఎదుగుతారా, లేదా వారి ఆశయాలు వారిని విచ్ఛిన్నం చేస్తాయా? ఈ ఉత్కంఠభరితమైన తెలుగు రాజకీయ కళాఖండాన్ని లయన్స్గేట్ ప్లేలో ప్రత్యేకంగా ఆస్వాదించండి!

ఈ చిత్రంలో తన పాత్ర తీరుతెన్నులపై అప్సర రాణి మాట్లాడుతూ, "భార్గవి రెడ్డి పాత్ర పోషించడం ఒక తీవ్రమైన, ప్రతిఫలదాయకమైన అనుభవం. పురుషాధిక్య రాజకీయ ప్రపంచంలో స్థానం కోసం పోరాడుతున్న స్త్రీగా మాత్రమే కాకుండా, ఎంతటి ఖర్చైనా పెట్టేందుకు వెనకాడని వ్యక్తి. భార్గవి ప్రతిష్టాత్మకంగా, నిర్భయంతో మాత్రమే కాకుండా ఆమె ప్రేమ, కుటుంబం మరియు అధికారాన్ని వెతుక్కోవడం మధ్య కూడా సతమతం అవుతుంది. ఆ అంతర్గత సంఘర్షణ ఆమెను నేను ఇప్పటివరకు పోషించిన అత్యంత విలక్షణత కలిగిన పాత్రలలో ఒకటిగా చేస్తుంది" అని వివరించారు.

విధేయతలు పరీక్షించబడతాయి. పొత్తులు కూలిపోతాయి. బలమైనవారు మాత్రమే మనుగడ సాగిస్తారు. ఈ ఏప్రిల్ 11న లయన్స్గేట్ ప్లేలో ప్రసారం

## మారుతి సుజుకి గ్రాండ్ విటారాకు 6 ఎయిర్ బ్యాగ్లు




న్యూ ఢిల్లీ : మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ రూ. 11.42 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరకు నవీకరించబడిన గ్రాండ్ విటారాను విడుదల చేసింది. 2025 గ్రాండ్ విటారా ఇప్పుడు కొత్త ప్రీమియం ఫీచర్లతో పాటు 6 ఎయిర్బ్యాగ్లను ప్రామాణికంగా అందిస్తుంది. ఈ నవీకరణ కంపెనీ యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, దాని వాహనాలు ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేలా చూసుకుంటాయి.

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ - సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాటట్లాడుతూ, "మారుతి సుజుకిలో, మేము ఎల్లప్పుడూ మా కస్టమర్లను వింటాము మరియు కస్టమర్ డిమాండ్కు అనుగుణంగా మా ఉత్పత్తి శ్రేణిని క్రమం తప్పకుండా రిఫ్రెష్ చేస్తాము. మారుతున్న కస్టమర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ముఖ్యంగా భద్రత మరియు సౌకర్యానికి సంబంధించి మా నిబద్ధతను నవీకరించబడిన గ్రాండ్ విటారా పునరుద్ఘాటిస్తుంది. అన్ని వేరియంట్లలో 6 ఎయిర్బ్యాగ్లను ప్రామాణికంగా చేయడం ద్వారా మరియు కొత్త ప్రీమియం ఫీచర్లను జోడించడం ద్వారా, మా బ్రాండ్ను నిర్వచించే ప్రధాన విలువలకు కట్టుబడి ఉంటూనే మా ఫ్లాగ్షిప్ SUV విలువ ప్రతిపాదనను మేము పెంచుతున్నాము." అని అన్నారు.

## యూనియన్ మ్యూచువల్ ఫండ్ సరికొత్త ప్రచారం

ముంబై : యూనియన్ మ్యూచువల్ ఫండ్, దాని తాజా త్రైమాసిక స్టేట్ ఆఫ్ ది మార్కెట్ నివేదికలో, భారతీయ ఈక్విటీ మార్కెట్లను వారి ఫెయిర్ వాల్యూ స్పెక్ట్రమ్లి సూచికలో "ఆకర్షణీయమైన జోన్"కి అప్గ్రేడ్ చేసింది. ఇది 2024 క్యాలెండర్ సంవత్సరంలో అత్యధికంగా మార్కెట్లు మిగిలి ఉన్న సరసమైన మరియు మధ్యస్తంగా ఖరీదైన జోన్ల నుండి గుర్తించదగిన మార్పును సూచిస్తుంది.

అభివృద్ధి గురించి యూనియన్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీస హర్షద్ పట్వర్ధన్ వ్యాఖ్యానిస్తూ, "గ్లోబల్ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు వాణిజ్య సంబంధిత అనిశ్చితులు వంటి స్వల్పకాలిక సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ, భారతదేశం యొక్క దీర్ఘకాలిక స్థూల ఆర్థిక మూలాధారాలు బలంగా ఉన్నాయి. ఆరోగ్యకరమైన కార్పొరేట్ మరియు బ్యాంకింగ్ రంగ బ్యాలెన్స్ షీట్లు, పన్ను ఉపశమనం మరియు విస్తరించిన సంక్షేమ పథకాల ద్వారా డిమాండ్ పునరుద్ధరణకు ఆజ్యం పోసే అవకాశాలు, మరియు కొత్త సంభావ్య కాప్లెక్స్ డ్రైవింగ్ యొక్క కొత్త సంభావ్య ప్రారంభం.అని వివరించారు.

# జెబిఎల్ ట్యూన్ సిరీస్ 2 లాంచ్

జెబిఎల్ దేశంలో తన గేమ్-ఛేంజింగ్ ట్యూన్ సిరీస్ 2 ని లాంచ్ చేసినట్లు ప్రకటించింది, ఇది రోజువారీ ఆడియో అనుభవాలకు అదనపు పొరలయను జోడిస్తుందని హామీ ఇస్తుంది. కొత్త సిరీస్ మూడు విభిన్న శైలులను పరిచయం చేస్తుంది - బడ్స్ 2, బీమ్ 2, మరియు ఫ్లెక్స్ 2 - ప్రతి ఒక్కటి విభిన్న జీవనశైలి ప్రాధాన్యతలు మరియు శ్రవణ అనుభవాలకు సరిపోయేలా రూపొందించబడింది. ట్యూన్ 2 సిరీస్ అడాప్టివ్ నాయిస్ క్యాన్సిలింగ్, మెరుగైన డ్రైవర్లు మరియు స్పేషియల్ సౌండ్ వంటి మొదటిసారి ఫీచర్లతో ఆడియో ఎక్సలెన్స్ యొక్క కొత్త యుగానికి నాంది పలుకుతుంది, ఇది ప్రయాణంలో జీవితానికి డైనమిక్ మరియు ఫ్లెక్సిబుల్ శ్రవణానుభవాలను అందిస్తుంది. మల్టీ-పాయింట్ కనెక్షన్ మరియు గూగల్ యొక్క ఫాస్ట్ పెయిర్తో, వినియోగదారులు సునాయాసంగా పరికరాల మధ్య మారవచ్చు మరియు యాండ్రాయిడ్ పరికరా లతో తక్షణ జత కావడాన్ని ఆనందించవచ్చు, ఇది అన్ని సమయాల్లో సజావుగా కనెక్టివిటీని నిర్ధారి స్తుంది. ఈ సిరీస్లోని ప్రతి మోడల్లో ఎల్ఇ ఆడియోతో బ్లూటూత్ 5.3 ఇంకా ఆరు మైక్రో ఫోన్లతో సహా అధునాతన ఫీచర్లతో వస్తుంది, ఇవి సవాలుభరిత వాతావరణంలో కూడా స్పష్టమైన కాల్లను అందిస్తాయి. టాక్త్రూ ఫీచర్ ఇయర్బడ్లను తీసివేయకుండానే సంభాషణల్లో పాల్గొనడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

హర్మాన్ ఇండియా వద్ద లైఫ్స్టైల్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ ఖేర్ మాట్లాడుతూ, "జెబిఎల్ లో, మనకి ముఖ్యమైన ప్రతి క్షణంలోనూ గొప్ప ధ్వని భాగం కావాలని మేము విశ్వసిస్తాం. భారతదేశంలో జెబిఎల్ ట్యూన్ సిరీస్ విస్తరణతో, అడాప్టివ్




నాయిస్ క్యాన్సిలింగ్ మరియు వాయిస్అవేర్లను కలిగి ఉన్న మెరుగైన నిమగ్నులను చేసే ఆడియో అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము, ఇది వినియోగదారులు తమ శ్రవణ అనుభవాన్ని అత్యుత్తమ ధ్వని నాణ్యత మరియు రోజంతా సౌకర్యంతో వ్యక్తిగతీకరించడానికి వీలు కల్పిస్తుంది. సంగీత ప్రియులు ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తమ అభిమాన ధ్వనులకు కనెక్ట్ అయి ఉండేలా చూసుకోవడానికి మేము కృషి చేస్తున్నామన్నారు.

## కస్టమర్ల కు పీఎన్బీ మెట్ లైఫ్ రిటైర్మెంట్ ఆఫర్




పీఎన్బీ మెట్లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తన యూనిట్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ ఆఫర్లలో భాగంగా పీఎన్బీ మెట్లైఫ్ పెన్షన్ ప్రీమియర్ మల్టీక్యాప్ ఫండ్ను ప్రారంభించింది. యాక్టివ్గా నిర్వహించే ఈ ఫండ్ అనేది, కస్టమర్లు సురక్షితమైన పదవీ విరమణ కోసం తమ పొదుపులను నిర్మించుకోవడంలో సహాయపడటానికి రూపొందించబడింది. పాలసీబజార్తో కలిసి ప్రారంభించిన ఈ ఫండ్, ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 15, 2025 వరకు ₹10 ప్రారంభ నికర ఆస్తి విలువ నెట్ అసెట్ వాల్యూతో సబ్స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటుంది, అలాగే ఆ తర్వాత ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం అందుబాటులో ఉంటుంది. పెన్షన్ ప్రీమియర్ మల్టీ-క్యాప్ ఫండ్ అనేది, పీఎన్బీ మెట్లైఫ్ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్తో అందుబాటులో ఉంది. కస్టమర్లు జీవిత బీమా కవరేజీని రక్షణగా అందించడంతో పాటు దృఢమైన పదవీ విరమణ నిధిని నిర్మించుకోవడానికి ఈ ప్లాన్ సహాయపడుతుంది, అలాగే అనూహ్య సంఘటనలు సంభవించినప్పుడు కుటుంబానికి ఆర్థిక రక్షణను అందిస్తుంది.

పీఎన్బీ మెట్లైఫ్ సంస్థ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్సంజయ్ కుమార్ మాట్లాడుతూ "పదవీ విరమణ ప్రణాళిక అంటే కేవలం డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదు, ఇది దీర్ఘకాలిక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని నిర్ధారించే స్మార్ట్ పెట్టుబడి ఎంపికలను చేయడం గురించి సుదీర్ఘ ప్రణాళ. పీఎన్బీ మెట్లైఫ్ పెన్షన్ ప్రీమియర్ మల్టీక్యాప్తో, మేము మా నిరూపిత మల్టీ-క్యాప్ పెట్టుబడి వ్యూహాన్ని యూలిప్ పెన్షన్ స్పేస్కు విస్తరిస్తూ, డైవర్సిఫైడ్ పోర్ట్ఫోలియో ద్వారా సంపదను నిర్మించుకోవడానికి కస్టమర్లకు దృఢమైన అవకాశాన్ని అందిస్తున్నాము. పాలసీబజార్తో మా భాగస్వామ్యం అనేది డిజిటల్ యాక్సెసిబిలిటీని పెంచడం ద్వారా, పదవీ విరమణ ప్రణాళికను సులభతరం చేసి, అందరినీ అంతర్భాగం చేస్తుంది." అన్నారు

# బీఐఎస్ నిబంధనల తప్పుడు వివరణలు నష్టాలకు దారితీస్తాయి

ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లలో అమ్మకందారుల స్క్రూటినీకి దారితీసే బీఐఎస్ నిబంధనల తప్పుడు వివరణలు దేశంలోని చిన్న వ్యాపార సంస్థలను ప్రభావితం చేస్తున్నాయి. స్వాధీనం చేసుకున్న అనేక ఉత్పత్తులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)-కు అనుగుణంగా లేదా ధృవీకరణ ఆవశ్య కతల నుండి మినహాయించబడినవి అని విశ్లేషణ చూపిస్తుంది. ఈ చర్యలతో విక్రేతలు జీవనోపాధి కోసం ఇబ్బంది పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బహుళ ఇ-కామర్స్ గిడ్డంగులలో బీఐఎస్ ఇటీవల చేపట్టిన చర్యలపై నవ తరం థింక్ ట్యాంక్ గ్రూప్ అయిన ఎంపవర్ ఇండియా ఆందోళనలను లేవనెత్తింది. ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లఖ్నవూ, హైదరాబాద్, శ్రీపెరంబుదూర్, చెన్నైతో సహా పలు ప్రాంతాలలో చెల్లు బాటు అయ్యే బీఐఎస్ లైసెన్సులు, ఐఎస్ఐ మార్కులను కలిగి ఉన్న అనేక ఉత్పత్తులను ఇటీవల జప్తు చేశారు, వాటికి అనుగుణ్యతను రుజువు చేసే స్పష్టమైన పత్రాలు ఉన్నప్పటికీ. కొన్ని ఉత్పత్తులు బీఐఎస్ ప్రమాణాల పరిధికి వెలుపల ఉన్నప్పటికీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు, నిర్దిష్ట మిక్సర్ గ్రైండర్ల విషయంలో. అదనంగా, బొమ్మలు, వినోద ఉత్పత్తులు, విద్యా వస్తు సామగ్రి వంటి స్వాధీనం చేసుకున్న వస్తువులు అనేకం బీఐఎస్ యొక్క తప్పనిసరి ధృవీకరణ ఆవశ్యకతల పరిధిలోకి రావు. ఈ దాడులపై ఎంపవర్ ఇండియా డైరెక్టర్ జనరల్ కె గిరి మాట్లాడుతూ, "ఉత్పత్తి నాణ్యత, భద్రతను నిర్ధారించడం ఉమ్మడి లక్ష్యం, కానీ అమలు చర్యలు కచ్చితమైనవిగా, న్యాయంగా ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా లేదా మినహాయింపు పొందిన ఉత్పత్తులను తప్పుగా స్వాధీనం చేసుకోవడం వ్యాపారాలను, ముఖ్యంగా చిన్న అమ్మకందారులను దెబ్బతీస్తుంది మరియు వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది. వ్యాపార కొనసాగింపుతో నియంత్రణ అనుగుణ్యతను సమతుల్యం చేసే మరింత క్రమబద్ధమైన అమలు ప్రక్రియ వైపు పనిచేయాలని మేం బీఐఎస్ ను కోరుతున్నాం" అని ఆయన అన్నారు. "పారదర్శకత మరియు అనుగుణ్యతను నిర్ధారించడానికి తగిన ప్రక్రియ యొక్క చట్రంలో నియంత్రణ అమలును నిర్వహించాలి" అని ఇండస్ లా భాగస్వామి శ్రేయ సూరి అన్నారు. "తప్పుగా ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం వల్ల విధానపరమైన లోపాలకు సంబంధించి చట్టపరమైన ఆందోళనలు తలెత్తుతాయి. సరైన తనిఖీలు లేకుండా ఏకపక్ష చర్యలు ఇబ్బందికరమైన పరిస్థితులను ఏర్పరుస్తాయి, వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని ప్రభావితం చేస్తాయి. నియంత్రణ సంస్థల ప్రక్రియలపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తాయి" అని అన్నారు.

## లీట్ ప్లస్ సేవింగ్స్ అకౌంట్ ప్రారంభించిన బంధన్ బ్యాంక్




ముంబై, : దేశవ్యాప్తంగా కార్యకలాపాలు సాగిస్తున్న బంధన్ బ్యాంక్, కొత్తగా సంపన్న కస్టమర్లకు మరింత మెరుగైన బ్యాంకింగ్ అనుభూతిని అందించేలా రూపొందించబడిన ఎలీట్ ప్లస్ సేవింగ్స్ అకౌంటును ఆవిష్కరించింది. ఇందులో ప్రీమియం ఎలీట్ ప్లస్ డెబిట్ కార్డ్, ప్రత్యేకమైన లైఫ్స్టైల్ ప్రయోజనాలతో పాటు పలు ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి. బంధన్ బ్యాంక్ ఈడీ-% సీబీవో రాజీందర్ కుమార్ బబ్బర్, ఈడీ %ఽ% సీవోవో రతన్ కుమార్ కేశ్ సమక్షంలో ఎండీ %ఽ% సీఈవో పార్థ ప్రతిమ్ సేన్గుప్తా ఈ ప్రోడక్టును ఆవిష్కరించారు. భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ ప్రోడక్టు తొలి ఖాతాదారుల్లో ఒకరిగా చేరారు.

ఎలీట్ ప్లస్తో ఖాతాదారులు ప్రతి నెలా ఉచితంగా అపరిమిత నగదు డిపాజిట్లతో పాటు ఆర్టీజీఎస్, ఎన్ఈఎఫ్టీ, ఐఎంపీఎస్ లావాదేవీలను ఉచితంగా పొందవచ్చు. ఎలీట్ ప్లస్ అకౌంటుతో మరిన్ని రివార్డు పాయింట్లు, ప్రతి త్రైమాసికంలో రెండు కాంప్లిమెంటరీ లాంజ్ యాక్సెస్లను పొందవచ్చు. ప్రతి నెలా రూ. 750 విలువ చేసే కాంప్లిమెంటరీ మూవీ టికెట్లు, భారతదేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన నిర్దిష్ట గోల్ఫ్ క్లబ్లలో ప్రీమియం గోల్ఫ్ సెషన్లకు ఎక్స్క్లూజివ్ యాక్సెస్లాంటి ప్రయోజనాలను అందుకోవచ్చు. అలాగే, రూ. 15 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా, రూ. 3 లక్షల వరకు పర్చేజ్ ప్రొటెక్షన్తో కూడుకున్న మెరుగైన డెబిట్ ఇన్సూరెన్స్ కవరేజీ సహా ఎక్స్క్లూజివ్ వోచర్లు, మైల్స్టోన్ ఆఫర్లను కూడా ఎలీట్ ప్లస్ కస్టమర్లు పొందవచ్చు.

"మా ప్రీమియం కస్టమర్లకు అసమానమైన సౌలభ్యం, రివార్డులు, ఎక్స్క్లూజివ్ ప్రయోజనాలను అందించడం ద్వారా వారి అవసరాలకు తగిన విధంగా ఈ అకౌంట్ ఉపయోగపడుతుందని మేము విశ్వసిస్తున్నాం. లగ్జరీ ట్రావెల్ ప్రయోజనాల నుంచి ఎక్స్క్లూజివ్ బీమా కవరేజీ వరకు ఎలీట్ ప్లస్ సేవింగ్స్ అకౌంట్, ఖాతాదారులకు మరింత మెరుగైన అనుభూతిని అందించగలదు" అని బంధన్ బ్యాంక్ ఎండీ - సీఈవో పార్థ ప్రతిమ్ సేన్గుప్తా తెలిపారు.

# మా భూభాగంలో కిమ్ సైన్యం చొరబాటు

**తూర్పు భాగంలో ఉల్లంఘనలకు పాల్పడుతోంది**

**ఇప్పటికే వార్నింగ్ షాట్స్ ఇచ్చామంటూ దక్షిణ కొరియా ప్రకటన**

కొరియా : ఉత్తర కొరియా సైన్యంపై హెచ్చరికల కాల్పులు జరిపినట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. సరిహద్దులోని తూర్పు భాగంలో కిమ్ సైన్యం ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపించింది. ఈ క్రమంలో హెచ్చరికలు చేయడంతో పాటు వార్నింగ్ షాట్లు ఇచ్చామని.. దాంతో 10మంది కిమ్ సైనికులు తిరిగి వారి భూభాగంలోకి వెళ్లిపోయారని తెలిపింది. ఉ.కొరియా కార్యకలాపాలను నిశితంగా గమనిస్తున్నామని వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న సైనికరహిత ప్రాంతంలో ఉల్లంఘనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. గత జూన్లోనూ కిమ్ సైన్యం సరిహద్దు ఉల్లంఘనకు పాల్పడింది. అయితే, శత్రుసైన్యం ఉద్దేశపూర్వకంగా చొరబడలేదని దక్షిణ కొరియా అధికారులు ధ్రువీకరించడంతో ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ఇక తాజా చొరబాటు వెనుక ఉద్దేశంపై మాత్రం స్పష్టత రాలేదు.

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సాయం చేస్తున్న ఉత్తర కొరియా.. అటు అణ్వాయుధ ప్రయోగాలను ముమ్మరంగా కొనసాగిస్తూనే ఉంది. అణు నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించాలని అమెరికా, దక్షిణ కొరియాలు పిలుపునిస్తున్నప్పటికీ కిమ్ మాత్రం వాటిని పెడచెవిన పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ తనకు మిత్రుడని, దౌత్యసంబంధాలు మెరుగుపరిచేందుకు ఆయనతో భేటీ కావడానికి సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నప్పటికీ ఉ.కొరియా నుంచి ఎటువంటి స్పందన లేదు.



# అట్టడుగు స్థాయి పారిశ్రామికవేత్తలకు ముద్రాతో సాధికారత

**పారిశ్రామిక వేత్తలుగా మహిళలను తీర్చడమే లక్ష్యం - ప్రపంచంలోనే అత్యల్ప ఎన్పిఎ రేటు - కేవలం ఏడాదికి 3.5% వద్ద నమోదవుతోంది**

**ముద్ర తో భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రజాస్వామ్యం యుతం - ముద్ర లోన్ స్కీమ్పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు**



న్యూఢిల్లీ : ముద్ర స్కీమ్లోని నాన్ పెర్ఫార్మింగ్ అసెట్ రేటు ఈ విభాగంలో ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 10 ఏళ్ల క్రితం ఏప్రిల్ 8న ప్రారంభించిన ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) రూ. 33 లక్షల కోట్ల విలువైన 52 కోట్ల రుణాలతో అట్టడుగు స్థాయి పేదలకు సాధికారత కల్పించడంలో భారీ విజయాన్ని సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం హైలైట్ చేశారు. ఈ పథకం కింద అందించబడిన కేవలం 3.5 శాతం రుణాలు ఎన్పిగా మారాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో అనూహ్యంగా తక్కువ డిఫాల్ట్ రేటు అని అన్నారు. గత యుపిఎ హయాంలో బ్యాంకులపై విషపూరిత ఆస్తుల భారం పడిందని, అధికార కేంద్రాలకు దగ్గరగా ఉండే ఎంపిక చేసిన ప్రముఖులకు ప్రాధాన్యతనిస్తే, ముద్ర ఆర్థిక స్థిరత్వంతో రాజీపడకుండా వ్యవస్థాపకతను పెంపొందిస్తూ వనరులను అట్టడుగు వర్గాలకు మళ్లించిందని మోదీ అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల వ్యవస్థాపక సామర్థ్యం, ఆవిష్కరణలు, సృజనాత్మకత మరియు స్వావలంబనకు గౌరవం మరియు మద్దతు ఉండేలా ముద్ర అనేది ఒక పెద్ద దృష్టిలో భాగమని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. ముద్రా యోజన ద్వారా ప్రభుత్వం ప్రతి భారతీయుడికి ఒక సందేశాన్ని ఇవ్వాలని కోరుకుంటోందని ఆయన అన్నారు: వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి వారి ప్రయాణంలో కేంద్రం హామీగా నిలుస్తుందన్నారు. ప్రజానీకాన్ని పేదరికం నుండి బయటపడేయడానికి అట్టడుగు స్థాయిలో ఉన్న "నిధులు లేని వారికి నిధులు" అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గమనించినప్పుడు "కార్యకర్త"గా దేశమంతటా పర్యటించిన ఫలితంగా ముద్ర పథకం పుట్టిందని ప్రధాని వివరించారు. ముద్రా యోజన యొక్క జీవితాన్ని మార్చే సామర్థ్యం గురించి మరియు గౌరవం మరియు సాధికారత కోసం మా అన్వేషణలో ఇది ఎందుకు ముఖ్యమైన పథకంగా మిగిలిపోయింది. " అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ముద్ర (మైక్రో యూనిట్స్ డెవలప్మెంట్ %ు% రీఫైనాన్స్ ఏజెన్సీ) పథకాన్ని ఒక ప్రత్యేక సందర్భంలో చూడాల్సిన అవసరం ఉందని మరియు స్వతంత్ర పథకంగా కాకుండా చూడాలని ప్రధాన మంత్రి అన్నారు.

"నేను ఏ ప్రభుత్వ పదవిని చేపట్టకముందే, నేను ఒక కార్యకర్తగా అనేక దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించాను. నేను ప్రతిచోటా చూసిన ఒక సాధారణ ఇతివృత్తం ఉంది. మా జనాభాలో చాలా మంది పేదలు, రైతులు, మహిళలు మరియు అణగారిన వర్గాల వారు ఎదుగుదల ఆకాంక్షలు కలిగి ఉన్నారు.

బ్యాంకింగ్ వ్యవస్థ గురించి మాట్లాడుతూ, దేశంలోని బ్యాంకులు మంచి ఆరోగ్యంతో ఉన్నాయని, కనికరంలేని బ్యాంకింగ్ సంస్కరణలు మరియు ఎన్పిఎ సంక్షోభాన్ని ప్రభుత్వం నేర్పుగా నిర్వహించడం వల్ల వాటిలో చాలా లాభాలను తాకినట్లు ప్రధాని మోడీ అన్నారు. గత దశాబ్దంలో, ముద్ర, పిఎం -స్వానిధి మరియు స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాలు బ్యాంకుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ప్రయోజనం పొందాయని ఆయన తెలిపారు. ఈ పథకాల వల్ల చిన్న వ్యాపారవేత్తల అవసరాల పట్ల భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థ మరింత ప్రతిస్పందించిందని కూడా ఆయన పేర్కొన్నారు. భారత బ్యాంకింగ్ రంగం ఆర్థిక చేరికను నిర్ధారించే ప్రయాణంలో బలమైన భాగస్వామిగా కొనసాగుతుందని, అట్టడుగు స్థాయిలో వ్యవస్థాపకతకు మద్దతునిస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. "అయితే ఇవి అధికారిక బ్యాంకింగ్ మరియు ఆర్థిక వ్యవస్థ నుండి పూర్తిగా మినహాయించబడ్డాయి. నాకు చెప్పండి, మీకు బ్యాంక్ ఖాతా లేకపోతే, మీరు ఎప్పుడైనా బ్యాంకును సందర్శిస్తారా? ప్రజలకు ప్రాథమిక బ్యాంకింగ్కు కూడా ప్రాప్యత లేనప్పుడు, వ్యవస్థాపకతకు నిధులు సుదూర కలలా కనిపించాయి. కాబట్టి, 2014లో ప్రజలు మాకు ఓటు వేసినప్పుడు, మేము ఆర్థిక వ్యవస్థను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాము. వారి ఆకాంక్షలకు రెక్కలు కట్టగలవు" అని ప్రధాని మోదీ అన్నారు.



"ఇది జన్ ధన్ యోజనతో 'బ్యాంకింగ్ చేయని వారికి బ్యాంకింగ్'తో ప్రారంభమైంది. ఈ పథకం ద్వారా విడిచిపెట్టబడిన మరియు వెనుకబడిన వారు అధికారిక ఆర్థిక వ్యవస్థలో భాగం కావడం ప్రారంభించిన తర్వాత, మేము ముద్ర యోజన ద్వారా 'నిధులు లేని వారికి నిధులు' మరియు 'జన్ సురక్ష పోర్ట్ఫోలియో ద్వారా బీమా చేయని వారికి' బీమా చేయడాన్ని కొనసాగించాము. వ్యవస్థాపక సామర్థ్యం, ఆవిష్కరణ, సృజనాత్మకత మరియు అట్టడుగు స్థాయి ప్రజల స్వావలంబనను గౌరవిస్తారు, జరుపుకుంటారు మరియు మద్దతు ఇస్తారు" అని ఆయన అన్నారు.

"ముద్ర యోజన ద్వారా, ప్రతి భారతీయునికి వారి సామర్థ్యాలపై నమ్మకం ఉందని మరియు వారి ఆశయాలను నెరవేర్చడానికి వారి ప్రయాణంలో హామీగా నిలుస్తామని మేము సందేశాన్ని అందించాలనుకుంటున్నాము. నమ్మకం విశ్వాసాన్ని కలిగిస్తుంది. ప్రజలు కూడా ఎంతో ఉత్సాహంతో స్పందించారు మరియు నేడు 52 కోట్ల రూపాయలకు పైగా 33 లక్షల కోట్ల రూపాయల రుణాలు అందించి, ముద్రను భారీ విజయం సాధించారు" అని ప్రధాని మోడీ అన్నారు.

# తమిళనాడు గవర్నర్ తీరు సరికాదు

**చట్ట విరుద్ధం గా ప్రవర్తించారు - గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై సుప్రీం కోర్టు సీరియస్**

**ఇష్టాను సారం బిల్లులు నిలిపేయడం కుదురదని స్పష్టీకరణ**

న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. ఎంకే స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట కలిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ ఆర్ఎన్ రవికుమార్ వెంటనే ప్రభుత్వం ప్రతిపాదించిన పది బిల్లులకు ఆమోదం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

తమిళనాడు ప్రభుత్వం పది బిల్లులను ప్రతిపాదించగా, గవర్నర్ ఆర్ఎన్ రవి ఆ బిల్లులకు ఆమోదం ఇవ్వడం ఆలస్యం చేశారు. ఈ విషయంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించగా, ఆ పిటిషన్ను మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జేబి పార్థీవాలా మరియు ఆర్. మహాదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సమయంలో, గవర్నర్ ఆర్ఎన్ రవి తీరును సుప్రీం కోర్టు ధర్మాసనం తీవ్రంగా విమర్శించింది. కీలక బిల్లులకు సమ్మతి తెలపకుండా పెండింగ్లో ఉంచడం చట్టవిరుద్ధమంటూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చట్టవిరుద్ధంగా వ్యవహరించారని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.

"10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయాలన్న గవర్నర్ చర్య చట్టవిరుద్ధం, ఏకపక్షం. గవర్నర్ బిల్లును పునఃపరిశీలనకు వెనక్కి పంపాక.. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన తర్వాత రెండోసారి ఆ బిల్లులను గవర్నర్ రిజర్వ్ చేయలేరు. ఈ బిల్లులను గవర్నర్కు తిరిగి సమర్పించిన తేదీ నుంచే వీటిని ఆమోదం పొందినట్టుగా పరిగణించాలి. మరోసారి అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లులను ప్రభుత్వం సమర్పించిన తర్వాత గవర్నర్ ఆమోదించాల్సిందే." అని సుప్రీం ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లులను ఆమోదించడంలో జాప్యం వల్ల గవర్నర్ ఆర్ఎన్ రవి కి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును పాస్ చేసి ఆమోదం కోసం పంపినప్పుడు గవర్నర్ ఆ బిల్లుకు ఆమోదముద్ర వేయడం, సమ్మతిని నిలుపుదల చేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం, పునఃపరిశీలనకు మళ్లీ శాసనసభకు పంపడం వంటివి చేస్తారు. తర్వాత మళ్లీ సభ దానిని ఆమోదిస్తే.. గవర్నర్ సమ్మతితో వాటిని నిలిపేయడం కుదురదు. కానీ దాన్ని రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. రాజ్యాంగానికి, ప్రభుత్వ విధానాలకు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలకు విరుద్ధంగా ఉందని భావిస్తే.. ఆవిధంగా రిజర్వ్ చేసే వీలు ఉంది.



శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్. రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర బిల్లుల్ని గవర్నర్ ఆమోదించడం లేదని, వాటిని పున:పరిశీ లించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. రెండోసారి బిల్లులు ఆమోదించినా ఆయన తీరు మారడం లేదంటూ ప్రభుత్వం తన పిటిషన్లో పేర్కొంది. ఈ వ్యవహారంపై తాజాగా సుప్రీం తీర్పు వెలువరించింది.

# అమల్లోకి వచ్చిన వక్ఫ్ చట్టం..

**పభుత్వ నోటిఫికేషన్ విడుదల**




న్యూఢిల్లీ: : ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంగళవారం (ఏప్రిల్ 8) నుంచే ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది. ఈ నేపథ్యంలో నేటి నుంచే అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

మరోవైపు కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం కేవియట్ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దని కోరింది.

సవరించిన చట్టంలోని వివాదాస్పద నిబంధనలలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులలో ఇద్దరు ముస్లిమేతర సభ్యులను తప్పనిసరిగా నియమించాలి. కనీసం 5 ఏళ్లు ఇస్లాంని ఆచరించిన వ్యక్తులు మాత్రమే వక్ఫ్కి ఆస్తులు విరాళంగా ప్రకటించే నిబంధనలు పొందుపరిచారు. ఒక ఆస్తిపై వివాదం ఏర్పడితే, అది వక్ఫ్ ప్రాపర్టీ అవునా..? కాదా..? అనేది ప్రభుత్వాధికారి నిర్ణయిస్తారు.

ఇదిలా ఉంటే, వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో 15 పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్, ఎంఐఎం, ఆర్జేడీ, ఆప్, డీఎంకే పార్టీల నేతలు ఈ పిటిషన్లను దాఖలు చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు(ఏఐఎంపీఎల్బీ) కూడా పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు, ఈ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకునే దాకా నిరసన చేపడుతామని ముస్లిం లా బోర్డు హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఏప్రిల్ 16న దీనిపై విచారణ చేపట్టబోతోంది. అయితే, ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది, దీంట్లో తమ వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదని పేర్కొంది.



# జాతీయ నాయకులపై కుట్ర

**భాజపా-ఆర్ఎస్ఎస్ పై ఖర్గే ఆరోపణలు - ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకం**

**పటేల్, జవహర్ లాల్ నెహ్రూ మధ్య విభేదాలున్నయని తప్పుడు ప్రచారం**

దిల్లీ: భాజపా- ఆర్ఎస్ఎస్లపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి వ్యతిరేకమంటూ విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు వ్యతిరేకంగా ఉన్నాయి. స్వాతంత్ర్య సమరంలో ఏ మాత్రం పాలు పంచుకోని వాళ్లు.. ఇప్పుడు పటేల్ వారసులంటూ ప్రకటించుకోవడం హాస్యాస్పదం. భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నాయి. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు" అని ఖర్గే ఆరోపించారు.

"కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్లాల్ నెహ్రూ మధ్య మంచి అనుబంధం ఉండేది. ఆ నేతలిద్దరు దేశం కోసం కలిసికట్టుగా పని చేశారు. అలాంటిది.. ఆ నాయకులు ఒకరితో మరొకరు వ్యతిరేకంగా ఉండేవారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు" అని మండిపడ్డారు.

"నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని ఆరోపించారు.

# తక్షణమే వెళ్లిపోండి...

**లేకుంటే రోజుకు రూ.86 వేల జరిమానా - అక్రమ వలసదారులకు ట్రంప్ హుకుం**

**డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ ఆదేశాలు**



వాషింగ్టన్ : అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కు పాదం మోపుతున్న ట్రంప్ యంత్రాంగం . స్వయంగా దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తోంది. తక్షణమే దేశం వీడాలని, లేదంటే చర్యలు తప్పవని డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ నుంచి ఆదేశాలు వెలువడు తున్నట్లు సమాచారం. ఆదేశాలు వచ్చిన తర్వాత దేశాన్ని వీడకుంటే రోజుకు రూ. 86వేల జరిమానా విధించను న్నారట. జరిమానా చెల్లించకుంటే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తున్న హోమ్ల్యాండ్ సెక్యూరిటీ విభాగం.. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్ ద్వారా నమోదు చేసుకొని వెళ్లిపోవాలని సూచిస్తోంది. స్వీయ బహిష్కరణ సురక్షితమని, లేదంటే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డీహెచ్ఎస్ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాలిన్ మీడియాతో పేర్కొన్నారు. తుది ఆదేశాలు అందుకున్న తర్వాత కూడా దేశం వీడిపోకుంటే భారీ జరిమానా తప్పదన్నారు.

**రోజుకు 998 డాలర్లు..**

సెల్ఫ్ డిపోర్టేషన్కు సంబంధించి హోమ్ల్యాండ్ సెక్యూరిటీ విభాగం మార్చి 31న సోషల్ మీడియాలో కీలక సమాచారాన్ని వెల్లడించింది. తమ తనిఖీల్లో పట్టుబడితే క్రమబద్ధీకరణకు ఎటువంటి అవకాశం ఉండదని, అప్పటివరకు సంపాదించుకున్న డబ్బును కూడా నష్టపోవాల్సి వస్తుందని తెలిపింది. బహిష్కరణ ఆదేశాలు అందుకున్న తర్వాత వెళ్లిపోని వారు రోజుకు 998 డాలర్ల జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సెల్ఫ్ డిపోర్ట్ యాప్లో నమోదు చేసుకున్న తర్వాత దేశాన్ని వీడకుంటే వెయ్యి నుంచి ఐదు వేల డాలర్ల జరిమానా ఉంటుందని తెలిపింది. భవిష్యత్తులో అమెరికాకు తిరిగి వచ్చే అవకాశాన్ని కోల్పోతారని, జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

**చట్టం ప్రకారం..**

డొనాల్డ్ ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఈ జరిమానాలకు సంబంధించి 1996లో తీసుకువచ్చిన చట్టాన్ని తొలిసారి అమలు చేశారు. తొమ్మిది మంది అక్రమ వలసదారులకు భారీ జరిమానా విధించినప్పటికీ.. అందులో కొందరిపై ఉపసంహరించుకున్నారు. ట్రంప్ తర్వాత అధికారం చేపట్టిన బైడెన్, జరిమానాలు విధించడాన్ని నిలిపివేశారు. ఈ తరహా ఫైన్లను కోర్టులో సవాలు చేసే అవకాశం ఉన్నప్పటికీ పెద్దగా ప్రయోజనం లేదని నిపుణుల అంచనా. అయితే, ఈ చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం కాదని, కేవలం భయాన్ని కలిగించడమేనని బైడెన్ హయాంలో పనిచేసిన ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు.

# మే 9 నుంచి యూనిటీ డ్రైవ్ కాన్వాయ్!

**హైదరాబాద్ నుంచి స్పితి వరకు ప్రయాణం**




హైదరాబాద్ : 'యూనిటీ డ్రైవ్' ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అవుతోన్న హాట్ టాపిక్ ఇదే. సోషల్ మీడియాలో యునిటీ డ్రైవ్ 0 వీరల్ ఫర్ ఛేంజ్ హ్యాష్ట్యాగ్లు ట్రెండింగ్లో ఉన్నాయి. యువత, కార్పొరేట్ సంస్థలు, సామాజిక సేవా సంస్థలు... అందరూ ఈ ప్రయాణానికి మద్దతు తెలుపుతున్నారు. అసలేంటీ యూనిటీ డ్రైవ్.. దీనిని ఎందుకు చేపడుతున్నారు? వాటాబాటా లేకుండా వందల కొద్ది కిలోమీటర్లు ఒకే లక్ష్యం కోసం దేశాన్ని చుట్టేస్తోన్న వినూత్న యాత్ర.. 'యూనిటీ డ్రైవ్ %-% యూనైటింగ్ ది నేషన్స్ ఆన్ వీల్స్'. వన్ సీ మీడియా ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ మహా ప్రస్థానం%ొ% మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమానత్వం వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చైతన్యం రేపుతోంది.

**ముంబైలో గ్రాండ్ లాంచ్:** ఈ డ్రైవ్కి మహా ప్రారంభం ముంబైలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, పర్యావరణ ఉద్యమకారులు%ొ% అందరూ ఈ ఉద్యమానికి జైకొట్టారు. శివసేన ప్రతినిధులు సిద్ధార్థ్ వాఘ్మారే, మకరంద్ పడే లాంటి నేతలు స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మద్దతు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణ.

**100 వాహనాల కాన్వాయ్ – చారిత్రాత్మక ర్యాలీ :** హైదరాబాద్ నుంచి స్పితి వ్యాలీ దాకా ప్రయాణించనున్న ఈ కాన్వాయ్లో 100 వాహనాలు పాల్గొంటున్నాయి. ఇది కేవలం డ్రైవ్ కాదు. దేశ చరిత్రలో నిలిచిపోనున్న ఉద్యమం. ప్రతి నగరంలో ప్రతి పట్టణంలో%ొ% మహిళల హక్కులు, పచ్చదనం ప్రాముఖ్యత, సమానత్వం అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**పచ్చదనానికి పెద్ద పీట :** ఈ డ్రైవ్లో భాగంగా, వాతావరణ మార్పు ప్రభావాన్ని తగ్గించేందుకు వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నారు. ఇది కేవలం ఉద్యమం కాదు %-% భవిష్యత్ తరాల కోసం వేసిన బంగారు బాట.

**సాంకేతికత, సమాజ సేవకు కళ్లెం :** ఈ యాత్రకు ఏక్సిల్ ఏస్తటిక్స్, ఎక్స్వటెస్ బ్లాక్చెయిన్ లాంటి కార్పొరేట్ సంస్థలు తమ మద్దతు ప్రకటించాయి. వన్ సీ మీడియా ప్రతినిధి మాట్లాడుతూ – 'ఇది కార్లు నడిపే ప్రయాణం కాదు. ఇది మనుషుల మనసులను కలుపే ఉద్యమం' అని భావోద్వేగంగా వెల్లడించారు.

**దేశవ్యాప్తంగా స్పందన – సోషల్ మీడియాలో ట్రెండింగ్**

'యూనిటీ డ్రైవ్' ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో యునిటీ డ్రైవ్ 0 వీరల్ ఫర్ ఛేంజ్ లాంటి హ్యాష్ట్యాగ్లు ట్రెండింగ్లో ఉన్నాయి. యువత, కార్పొరేట్ సంస్థలు, సామాజిక సేవా సంస్థలు%ొ% అందరూ ఈ ప్రయాణానికి మద్దతు తెలుపుతున్నారు.

**ఇది వందల కిలోమీటర్ల ప్రయాణం కాదు..** ఇది కోట్ల మంది హృదయాల ప్రేరణ ప్రయాణం. హైదరాబాద్ నుంచి ఈ డ్రైవ్ 2025 మే 9 నుంచి ప్రారంభం కానుంది. పర్యావరణ పరిరక్షణకూ, మహిళా సాధికారతకూ చక్రాలపై దారి వేసిన యూనిటీ డ్రైవ్ – చరిత్రలో నిలిచే ఉద్యమంగా మారుతోంది.

# త్వరలోనే బంగ్లాకు తిరిగొస్తా..

**అందుకే ఆ అల్లా నన్ను బతికించాడు**

**మహమ్మద్ యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా ఆగ్రహం.**

**ఉగ్రవాద దేశంగా బంగ్లా మారిపోతోందని ఆందోళన**



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మళ్లీ దేశానికి తిరిగి వెళ్లనున్నట్లు ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఆవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరి గిన సంభాషణ సందర్భం గా ఈ విషయం తెలియజేసింది. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూ నస్ పై తీవ్ర విమర్శలు చేసింది. యూనస్కు ప్రజల మీద ప్రేమ లేదు.. అధిక వడ్డీకి రుణాలు ఇచ్చి ఆయన విదేశాల్లో విలాస వంతమైన జీవితం గడిపి వచ్చారని పేర్కొనింది. ఆ సమయంలో ఆయన తీరును తాము అర్థం చేసుకోలేకపోయాం అని చెప్పుకొచ్చింది. అతడికి దేశం ఎంతో సహాయం చేసిందన్నారు. ఇక, ఏదో ఒక కారణంతోనే ఆ దేవుడు నన్ను ఇంకా బతికించాడు.. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసిన వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది.. నేను త్వరలోనే బంగ్లాదేశ్కు తిరిగి వస్తాను అని షేక్ హసీనా భరోసా ఇచ్చారు. అయితే, మహమ్మద్ యూనస్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు అని షేక్ హసీనా తెలిపింది. అతడికి అధికారంపై వ్యామోహం మాత్రమే ఉంది.. వారి సారథ్యంలో బంగ్లాదేశ్ ప్రస్తుతం ఉగ్రవాద దేశంగా మారిపోతుందని ఆరోపించింది. మన నాయకులు, కార్యకర్తలను దారుణంగా హత్య చేస్తున్నారు.. పోలీసులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కళాకారులు ఇలా ఎంతో మందిని టార్గెట్ గా చేసుకున్నారు.. ప్రస్తుతం దేశంలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు, దొంగతనాలు కొనసాగుతున్నాయి.. కానీ, ఇవి మీడియాలో రాకుండా చూస్తున్నారని హసీనా తెలిపింది. అలాగే, తన కుటుంబం మొత్తం హత్యలకు గురైన సంఘటనలను షేక్ హసీనా గుర్తు చేసుకుని కన్నీరు పెట్టుకుంది. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు.. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరందరూ ఎంత బాధ అనుభవిస్తున్నారో నాకు తెలుసు అని పేర్కొనింది. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడు.. అందుకే నన్ను ఆ అల్లా ఇంకా రక్షిస్తున్నాడు.. నేను తిరిగి వచ్చిన తర్వాత అందరికి న్యాయం చేస్తానని మాజీ ప్రధాని షేక్ హసీనా హామీ ఇచ్చింది.

## నేడు సీఎం ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటి నిర్మాణం శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు అయింది. బుధవారం ఉదయం శంకుస్థాపనలో భాగంగా భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక ఈ9 రహదారి పక్కనే ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. తన ఇంటి నిర్మాణం ద్వారా రాజధాని అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అందులోభాగంగా ఇటీవల అమరావతిలో ఐదు ఎకరాల స్థలాన్ని సీఎం చంద్రబాబు నాయుడు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైవు భూమి పూజ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి పట్టు వస్త్రాలు సమర్పించాలని గ్రామస్తులు నిర్ణయించారు. రాజధాని ఉద్యమ సమయంలో తమకు నారా భువనేశ్వరి ధైర్యం చెప్పారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. అలాగే అదే సమయంలో ఆమె తన గాజులను దానంగా అందజేశారని రైతులు వివరించారు. ఆ కుటుంబానికి తమ గ్రామం ఎంత ఇచ్చినా తక్కువేనని.. ఉడతా భక్తి కింద ఆ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పిస్తామని వారు పేర్కొన్నారు. 2500 గజాల్లో రాజధాని ఇంటి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కార్యాలయం, నివాసంలోపాటు కారు పార్కింగ్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని సీఎం చంద్రబాబు ఈ ఇంటి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇంకోవైవు.. ఈ నిర్మాణ స్థలాన్ని ఇటీవల నారా భువనేశ్వరి సైతం పరిశీలించిన విషయం విదితమే. గతంలో 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతికి మద్దతుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాడేపల్లిలో ఇంటిని సైతం నిర్మించుకున్నారని ఆ పార్టీ నేతలు ఆర్కే రోజా, పేర్ని నాని తదితరులు ప్రకటించారు. రాజధాని అమరావతికి మద్దతుగా ఆయన ఈ నిర్మాణాన్ని చేపట్టారని వివరించారు. అలా ఆ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను ఆ పార్టీ గెలిచుకొంది. దీంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

**● ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా స్టేట్ లెవెల్ సొసైటీ ● కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించాలి ● పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జీరోపావర్టీ–పీ4 కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి స్టేట్ లెవెల్ సొసైటీని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం బంగారు కుటుంబాలుకు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం :**

ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

# వాలంటీర్ల పేరుతో గత పాలకులు వంచించారు

**● వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక జీవోలు లేవు ● ప్రభుత్వ ఉద్యోగాలు అంటూ యువతను మోసం చేశారు ● వాలంటీర్లకు గతంలో ఇచ్చిన హామీపై క్యాబినెట్ లో పలుమార్లు చర్చించాం ● ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి సేంద్రీయ వ్యవసాయం పెరగాలి ● కేరళ తరహా పర్యాటకం మన దగ్గర అధికమవ్వాలి ● ఏజెన్సీ రెండు రోజుల పర్యటనలో భాగంగా కురిడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించాం. అయితే వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని నియమించింది. గౌరవ వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, గౌరవ విద్యా, ఐటీ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారు పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు.

**ఏజెన్సీలో వైసీపీ కనీసం 100 కిలోమీటర్ల రోడ్లు వేయలేదు**

కూటమి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాల్లో రూ. వెయ్యి కోట్ల ఖర్చుతో రోడ్లను నిర్మిస్తోంది. ప్రస్తుతం రూ. 400 కోట్లు ఖర్చు చేశాం. మరో రెండు మూడు నెలల్లో రూ. 600 కోట్లు రోడ్ల నిర్మాణం నిమిత్తం ఖర్చు చేయబోతున్నాం. వైసీపీ తన ఐదేళ్ల పాలన కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో కనీసం వంద కిలోమీటర్ల రోడ్లను వేయలేకపోయింది. మొత్తం వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. ఎవరికి ప్రశాంతత లేకుండా పరిపాలించారు. వాలంటీర్ల దగ్గర నుంచి ప్రజలను, వ్యవస్థలను త్రిశంకు స్వర్గంలో పెట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడానికే సమయం సరిపోతోంది. నాకు తెలిసినంత వరకు మద్యంలో రూ. 25 వేల కోట్ల అవినీతి జరిగింది. దొరికినకాడికి దొరికినట్టుగా దోచేశారు.

**పోషకాహార లోపంపై దృష్టి సారిస్తాం**

ఏజెన్సీ గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి బాధితులు అధికంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. జన్యు లోపాలు, ఇతర కారణాలతో పుట్టే పిల్లలకు పోషకాహార లోపం ఉన్నట్లు నా దృష్టికి వచ్చింది. దీనిని అధిగమించడానికి దృష్టి సారిస్తాం. మెరుగైన పోషక పదార్థాలు పిలల్లకు అందించేందుకు అంగన్వాడీలతో అనుసంధానం చేసి ప్రత్యేక పోషక పదార్థాలు అందేలా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడతాను. పాడేరులో కూడా గర్భిణీలకు సంబంధించి ఆసుపత్రిలో సరైన వసతులు లేవని నా దృష్టికి వచ్చింది. స్కానింగ్ పనిచేయడం లేదని, రేడియోలజిస్ట్ లేరని తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాను.

**ఉమ్మడి వ్యవసాయంపై దృష్టి సారించాను**

ఉద్యోగ అవకాశాలు కావాలని యువత కోరుతున్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించింది. పనిచేయాలన్న బలమైన తపన ఉన్న వారికి సరైన ఉపాధి, ఉద్యోగం చూపించాలన్నది కూటమి ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉమ్మడి వ్యవసాయం మెరుగైన ఫలితాలు ఇస్తుంది. ఇక్కడ ఉండే భూమిని ఉపయోగించుకొని సేంద్రియ వ్యవసాయం చేస్తే మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. కురిడి గ్రామంలో 400 ఎకరాలకుపైగా భూమి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాంటి భూమిలో ఔషధ మొక్కలు, పండ్లు, పూల పంటలు వేస్తే అధికంగా ఆదాయం వస్తుంది.

**కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేద్దాం**

ఏజెన్సీలో 2.5 లక్షల ఎకరాల భూమిలో కాఫీ పంట వేస్తున్నామన్నారు. మరో లక్ష ఎకరాల కాఫీ పంట సాగు చేసేందుకు జిల్లా కలెక్టర్ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అనుమతి కల్పించాలని కోరారు. పది సెంట్ల భూమి ఉంటే పంచాయతీరాజ్ పరిధిలో నరేగా నిధులు నుంచి నిధులు ఇచ్చి, దాని నుంచి ఆదాయం పొందే మార్గాలను మేము చూపిస్తాం. మన ఇంటి పెరట్లో సాగు చేసుకునే విధంగా, శ్రద్ధగా పంటలను వేస్తే మంచి ఆదాయం లభిస్తుంది. దీనికి అన్ని విధాల నేను సహకరిస్తాను. మరోసారి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను నుంచి అధికారులను పంపించి సాగు పద్ధతులు గురించి మీకు వివరించే ఏర్పాట్లు చేస్తాను. మొదటగా కురిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేసి ప్రయోగాత్మకంగా ఉమ్మడి సాగు గ్రామంగా తీర్చిదిద్దుదాం.

**సాంస్కృతిక పర్యాటకం పెంచుదాం**

సినిమా, టీవీ సీరియల్స్ రూపొందించే వారికి ఉపయోగపడేలా వసతులు ఏర్పాటు చేయాలి. హోం స్టేలను ఏర్పాటు చేసుకోండి. దీనివల్ల ఆదాయం, అభివృద్ధి రెండూ జరుగుతాయి. సినిమా షూటింగ్ ల సమయంలో స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. టూరిజం శాఖ నుంచి పక్కా ప్రణాళికతో ఇక్కడ అభివృద్ధి, షూటింగులు పెంచేలా చర్యలు తీసుకుంటాం. స్థానికంగా ఉండే భాషలు, సంప్రదాయాలు విరాజిల్లేలా పర్యటకం అభివృద్ధి చెందాలి. దీనివల్ల స్థానిక యువత ఉపాధి పొందాలి. పర్యటకం అభివృద్ధి చెందే సమయంలో ప్రకృతికి ఏ మాత్రం విఘాతం కలగకూడదు. ప్రకృతి అందాలు మరింత పెంచేలా నిర్మాణాలు ఉండాలి. పర్యావరణం రక్షించే అభివృద్ధి ప్రస్థానం అన్నింటా అవసరం. సిమెంట్ నిర్మాణాలు ఇష్టానుసారం చేపట్టడం వల్ల సహజ సిద్ధమైన అందాలు మాయమవుతాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు పాటించి ఏజెన్సీ ప్రాంతంలో ఏ మాత్రం విధ్వంసం లేకుండా ముందుకు వెళ్లాలి.

**కేరళ తరహాలో ప్రత్యేక అభివృద్ధి**

కేరళ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక గ్రామ దేవతల ఉత్సవాలకు విదేశాల నుంచి కూడా పర్యాటకులు తరలి వస్తుంటారు. వారి సంస్కృతిని ప్రతిబింబిస్తూ నమ్మిన దేవతలకు మనస్ఫూర్తిగా ఉత్సవం చేసే కార్యక్రమాన్ని అంతా కలిసి పండగలా చేస్తారు. అలాంటి సాంస్కృతిక టూరిజం మన ఏజెన్సీ ప్రాంతంలోనూ రావాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ ఉత్సవాలను నిర్వహించుకునే పర్యాటకం పెరగాలి. కుల ధ్రువీకరణ పత్రాలు కోసం చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఈ రోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తాను. వ్యసనాలు, గంజాయి వద్దు.

**గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది.**

మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ శ్రీ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పి-4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**● సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్‌తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు ● దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే ● రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు ● డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పి – 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి – 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి – 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

## కురుడి శివాలయంలో పవన్ కళ్యాణ్ అభిషేకార్చనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ అరకు నియోజకవర్గం పరిధిలోని కురుడి గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం కురుడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని శివాలయానికి వెళ్లి స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు. గ్రామస్తురాలు శ్రీమతి రాములమ్మ, ఆలయ కమిటీ సభ్యులతో కలసి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అడవితల్లి బాట కార్యక్రమ ప్రారంభోత్సవం సమయంలో పవన్ కళ్యాణ్ కి కలిసిన కురుడి గ్రామ గిరిజనులు తమ ఊరి శివాలయంలో దర్శనం చేసుకుని వెళ్లాలని కోరగా, వస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కురిడి గ్రామ అభివృద్ధి నిమిత్తం సొంత నిధుల నుంచి రూ. 5 లక్షలు ప్రకటించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, టూరిజంకి ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## వెట్టిచాకిరి ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం

**నివేదిక కోరిన చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాపట్ల జిల్లా రేపల్లె మండలం బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టి చాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన బాపట్ల కలెక్టర్ ను చైర్మన్ అభినందించారు. వెట్టిచాకిరి చేయించడంతో పాటు, దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కాలంలో కూడా వెట్టిచాకిరి చేయించేందుకు యత్నించడం దారుణమన్నారు. ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## గ్లోబల్ ఎకానమీలో మూడో స్థానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్లోబల్ ఎకానమీలో మూడో స్థానంలో ఉన్న భారత్, వికసిత్ భారత్ లో భాగంగా 2047 కి అగ్రస్థానంలోకి వస్తుందన్నారు. ప్రధాని మోడీ ముందుచూపు సంస్కరణల కారణంగా అభివృద్ధిలో పరుగులు తీస్తున్నామని, అందుకే భారత్ లో పెట్టుబడి పెట్టేందుకు విదేశీ పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు చెప్పారు. వృద్ధిరేటులో గుజరాత్ తో పాటు ఏపీ ముందంజలో ఉందన్న ఆయన ఎన్డీఏ సాధ్యంలో ఏపీ మరింత పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విజయవాడలో స్టాలిన్ సెంట్రల్ మాల్ లో పూర్తిస్థాయిలో ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్, ఎంపీ కేసినేని శివనాద్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నారనీ, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తాము ఎప్పుడూ పనిచేస్తూ ఉంటామన్నారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. దేశంలోనే చాలా రాష్ట్రాల్లో అనేక అవకాశాలు ఉన్నాయనీ, హార్డ్ వర్కు చేసే వారికి ఎప్పుడూ అవకాశాలు ఉంటాయన్నారు.

## పవన్ కుమారుడి ప్రమాదంపై స్పందించిన వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో గాయపడిన ఘటనపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ఈ ప్రమాదంలో పవన్ కుమారుడు గాయపడ్డాడని తెలిసి షాకయ్యా. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటాం. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని జగన్ లో రాసుకొచ్చారు.

## నిన్న రొయ్యల రైతు నేడు మామిడి రైతు

**ట్రంప్ సుంకాల ప్రభావం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అనేక దేశాలపై అదనపు సుంకాలు విధించడంతో పలు రంగాలు నష్టాలను చవిచూస్తున్నాయి. భారత్ పై ట్రంప్ 26 శాతం సుంకాలు విధించడంతో మన దేశంలోని పలు రంగాలపై ప్రతికూల ప్రభావం పడింది. ఆక్వా రంగంలో రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో రొయ్యల ధర అమాంతం పడిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్ ల ప్రభావం మన దేశ మామిడి పండ్లపై కూడా పడుతోంది. భారత్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు వాటి ఉత్పత్తిలో ముందు వరసలో ఉన్నాయి. ఇరు రాష్ట్రాల్లో కలిపి దాదాపు 7,64,500 ఎకరాల్లో సాగవుతోంది. వాటిల్లో ప్రతి ఏడాది 24,45, 900 టన్నుల మామిడి పండ్ల దిగుమతి వస్తోంది. భారత్ నుంచి అమెరికాకు ప్రతి ఏడాదే 45 వేల టన్నుల మామిడి పండ్లు ఎగుమతి అవుతుంటాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచే 10–15 వేల టన్నుల మామిడి పండ్లు ఎగుమతి అవుతుంటాయి. వాటి విలువ రూ. 150 –నుంచి రూ. 230 కోట్ల మధ్య ఉంటుంది. పెరిగిన ట్రంపు సుంకాలతో వాటి విలువ మరో రూ. 50 కోట్లకు పైగా పెరగవచ్చు. 'దీంతో అమెరికాలో భారత మామిడి పండ్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గే ముప్పు ఉంటుంది. గతంలో అమెరికాకు మామిడి ఎగుమతులపై టారిఫ్ 0–5 శాతం మధ్య కొనసాగింది. ఇప్పుడు దాన్ని 22 శాతం నుంచి 26 శాతం వరకు పెంచారు. ట్రంప్ టారిఫ్ తో అమెరికాకు మన మామిడి పండ్ల వేలానికి 500 భారీ మొసళ్లు.. ప్రారంభ ధర రూ. 4.71 కోట్లు చైనా కోర్ట్ ఆదేశంతో అమ్మకానికి ఎగుమతి ధరలు పెరుగుతున్నప్పటికీ రైతులకు ఆ లాబాలు అందే అవకాశాలు లేవు. ఎందుకంటే ఎగుమతిదారులు ఆ భారాన్ని రైతులపై వేయవచ్చు. దీంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కక పోవచ్చు, అమెరికాకు ఈక్వెడార్వా తోపాటు ఇండోనేషియా తక్కువ ధరకు మామిడిని ఎగుమతి చేస్తే మన దేశ రైతులు అమెరికాలో మార్కెట్ ను కోల్పోయే అవకాశం ఉంది.

## ఎయిమ్స్ స్పెషాలిటీ ఏమిటీ?

**● వ్యాధి నివారణే ఇక్కడ ప్రధానం ● తక్కువ ఖర్చుతో ఖరీదైన వైద్యం ● వెలుగులోకి రాని ఎన్నో విజయవంతమైన ఆపరేషన్లు ● ప్రచారం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది ● సోమవారం నుంచి గుండెకు సంబంధించిన వ్యాధులకు చికిత్స**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇప్పుడు వైద్యరంగంలో చాలా మార్పులు వచ్చాయి. ఒకటి జాగ్రత్తగా పరీక్షలు చేసి వైద్యం చేయడం. రెండు భయపెట్టి వైద్యం చేయడం.ఈ రెండిటిలో ఒకదానికి ఒకదానికి మధ్య పొంతనలేదు.ఎయిమ్స్ లో ఖరీదైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. నామ మాత్రం చెల్లింపులతో పనులు పూర్తి అవుతున్నాయి. అయితే సామాన్యలకు ఈ విషయాలు తెలియడం లేదు. ఆస్పత్రి వైద్యులు కానీ ప్రభుత్వం కానీ ఇక్కడి సేవలు గురించి ప్రచారం చేయడం లేదు. పేదలకు పూర్తిగా వైద్యం అందుబాటులోకి రావడం లేదు. తెలుసుకుని వెళ్లిన వారికి మాత్రం మంచి వైద్యం అందుబాటులోకి వస్తోంది. అందుకు రెండు రోజుల క్రితం జరిగిన ఒక సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ. ఒక ప్రైవేట్ కంపెనీలో చిరు ఉద్యోగి. అతని భార్యకు ఆయన వైద్య ఖర్చులు వెంటనే భరించలేని వ్యాధి ( అపెండిస్ సైటిస్ ). వెంటనే నివారణ చేయాల్సిన పరిస్థితులూ వచ్చాయి. ఇంకా ఆ చిరు ఉద్యోగికి కాళ్లు చేతులు ఆడలేదు. ఏం చేయాలో అర్థం కాలేదు. ఒక కార్పొరేట్ ఆస్పత్రికి హడావుడిగా భార్యను తీసుకువెళ్లారు. చాల టెస్టులు చేశారు. పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందన్నారు. ఇన్ఫెక్షన్ ఎక్కువగా వుందన్నారు. ఎయిమ్స్ కు తీసుకువెళ్ళమన్నారు. సరే వెంటనే ఆ చిరు ఉద్యోగి తీసుకువెళ్లారు. ఎమర్జెన్సీలో జాయిన్ చేశారు. పలానా ఇబ్బంది అని చెప్పగానే అన్ని చక చక చేసేశారు. ఒకసారి ఎమ్ ఆర్ ఐ, రెండు సార్లు సిటీ స్కాన్ చేశారు. అలాగే మొత్తం పరీక్షలు అన్ని చేశారు. దాదాపు 20కి పైగా పరీక్షలు ఉండొచ్చు. ఇంకొంచం ఎక్కువే ఉండొచ్చు . ఎమర్జెన్సీ అనగానే అన్ని పక్కన పెట్టి తీసేశారు. బెడ్లు కాళీ లేవు. సరే అవసరాన్ని బట్టి అడ్జస్ట్ చేస్తున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి చూస్తున్నారు. సరే రెండో రోజు బెడ్ దొరికింది. మరో వైపు అపెండిస్ సైటిస్ కు ఇంకా ఆపరేషన్ జరగడం లేదనే ఆందోళన ఆ చిరు ఉద్యోగిని వెన్నాడుతోంది. బయట వైద్యం ఖరీదు అయ్యింది. మరోసారి డాక్టర్ను అడిగాను. కంగారు పడొద్దు అన్నారు. ఒక రోజులో బెడ్ కేటాయిస్తూ అడ్మిషన్ రాశారు. అయినా బెడ్ లేదు. ఈ లోపు బెడ్ వచ్చింది షిఫ్ట్ చేశారు. వైద్యులు వచ్చి ఆపరేషన్ చేశారు. విజయవంతంగా పూర్తి అయ్యింది. చిరు ఉద్యోగి కళ్లల్లో దీపావళి కాంతులు కనిపించాయి. ఇలా ఎందరో ఖరీదైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో చేయించుకుంటున్నారు. అయితే ప్రచారం లేదు. ఇక్కడి వైద్య సేవలు వెలుగులోకి రావాలి...పేదలకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది.

# పాకిస్థాన్‌లో జన్మించి...

# భారత్‌లో సేవలందించి...

## బ్రహ్మకుమారీల చీఫ్ దాది రతన్ మోహిని కన్నుమూత

## అహ్మదాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శివైకల్యం

## మౌంట్ అబులో సంస్థ ప్రధాన కార్యాలయానికి ప్రజా దర్శనార్థం తరలింపు



**ప్రస్తుతం 140 దేశాలలో దాదాపు 8,000 సేవా కేంద్రాలను కలిగి ఉన్న మహిళలచే నిర్వహించబడుతున్న అతిపెద్ద సంస్థ బ్రహ్మ కుమారికి ఆధ్యాత్మిక అధిపతిగా ఉన్న దాది రతన్ మోహిని ఏప్రిల్ 8న ఉదయం కన్నుమూశారు. మార్చి 25 వ తేదీన ఆమె 100 పుట్టిన రోజును జరుపుకున్నారు. వందేళ్ల మైలురాయి దాటిన రెండో బ్రహ్మకుమారిస్ గా రతన్ మోహిని రికార్డు సృష్టించారు. అయితే, గత కొన్ని రోజుల నుంచి దాది రతన్ మోహిన్ ఆరోగ్యం సరిగ్గా లేదు. ఇక, ఆదివారం నాడు సాయంత్రం ఆమె పరిస్థితి మరింతగా క్షీణించడంతో.. రాజస్థాన్ లోని అబూ రోడ్డులో ఉన్న శాంతివనంలోని ట్రామా సెంటర్ కి డయాలసిస్ కోసం తరలించారు. . ఇక, సోమవారం నాడు దాది రతన్ మోహిన్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిపోయింది. దీంతో క్రిటికల్ కండీషన్ లో ఉన్న ఆమెను అహ్మదాబాద్ లోని జైడస్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇవాళ తెల్లవారుజామున 1.20 నిమిషాలకు తుది శ్వాస విడిచినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీల చీఫ్ దాది రతన్ మోహిని కన్నుమూశారు. సోమవారం అర్ధరాత్రి 1.20 గంటలకు అహ్మదాబాద్లోని ఓ ఆస్పత్రిలో ఆమె మరణించినట్లు సంస్థ పీఆర్వో బీకే కమల్ వెల్లడించారు. ఆమెకు గత నెలలోనే 100 సంవత్సరాలు పూర్తి అయినట్లు పేర్కొన్నారు. అక్కడి నుంచి రాజస్థాన్లో మౌంట్ అబులో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయానికి మృతదేహాన్ని తీసుకురానున్నట్లు వివరించారు. ప్రజల సందర్శనానర్థం కేంద్ర కార్యాలయంలో ఉంచనున్నట్లు తెలిపారు. ఆమె అంత్యక్రియలు ఎక్కడ జరుగుతాయనే విషయాన్ని తర్వాత ప్రకటిస్తామని చెప్పారు

ప్రస్తుతం యాగ (బ్రహ్మ కుమారీలు) ప్రధాన పరిపాలనా అధిపతిగా పనిచేస్తున్నారు రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ యొక్క యూత్ వింగ్ చైర్పర్సన్ గా మౌంట్ అబూ వద్ద బికెప్రధాన కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ గా సని,చేసారు. ఈలాగే రాజస్థాన్ జోన్లోని బ్రహ్మ కుమారీస్ కేంద్రాల జోనల్ హెడ్ గా భారతదేశంలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం డైరెక్టర్ గా సేవలందించారు.

### సీఎం రేవంత్ సంతాపం

బ్రహ్మకుమారీల దాది రతన్ మోహిని జీ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. దాది మోహిని గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్ అని, దాది జీవితం ఆదర్శప్రాయమన్నారు. దాది మృతి రాష్ట్ర, దేశ, విశ్వ ఆధ్యాత్మికతకు తీరనిలోటని సీఎం పేర్కొన్నారు.

### మొదటి అనుభవం

ఓం మాండ్లీ (బ్రాహ్మ కుమారీస్ గ్రూప్ తొలి పేరు)తో తన మొదటి అనుభవాన్ని గతంలో మీడియాకు ఇలా తెలిపారామె. "నాకు దాదాపు 13 ఏళ్లు. స్కూల్కి సెలవుల్లో మా ఊరిలో జరిగే భగవద్గీత సత్సంగానికి మా అమ్మ నన్ను తీసుకువెళ్లింది. నేను వెళ్లి మొదటి వరుసలో కూర్చున్నాను. బాబా (బ్రహ్మ) వచ్చి కూర్చున్నారు. ఓంధ్వనితో సత్సంగం ప్రారంభమైంది. వెంటనే ఓంధ్వని వినగానే బాబా నోటికి అంత శాంతి వచ్చింది. నేను ఈ వ్యక్తి ద్వారా స్పృహ కోల్పోయాను, ఒక గంటలో సట్సగ్ ముగిసింది, కానీ నేను బాబాను చూస్తూ ఉండిపోయాను, మా అమ్మ నన్ను స్పృహలోకి నెట్టింది మరియు నేను బాబా వద్దకు వెళ్లి ఈరోజు సత్సంగం గురించి కొన్ని ప్రశ్నలు అడిగాను మొదలైంది%ా%"



### ఓం మాండ్లీతో తొలి ప్రయాణం

ఈ విధంగా దాదీ రతన్ తన 2002 ఇంటర్వ్యూలో ఆమె జీవిత ప్రయాణం గురించి మాకు క్లుప్తంగా కలుసుకున్నారు. దాదా ద్వారా ఈ జ్ఞానాన్ని చెబుతున్నది ఏదో ఉన్నత శక్తి (దేవుడు) అని లక్ష్మి ముందుగానే గ్రహించింది. ప్రారంభంలో, ఆమె కుటుంబం ఆమెకు మద్దతు ఇవ్వలేదు, కానీ తరువాత, వారు అనుమతించారు మరియు లక్ష్మి (దాది రతన్, 1937-38లో పేరు మార్చబడింది) ఓం మాండ్లీ సత్సంగ్లో బోధించినట్లుగా ఈ ఆధ్యాత్మిక అధ్యయనంలో తన జీవితాన్ని అంకితం చేయాలని నిర్ణయించుకుంది. ఆమె కథ ఈ దైవిక సంస్థ యొక్క స్థావరాన్ని ఏర్పరుచుకున్న ఓం మాండ్లీ సమూహం (సుమారు 284 మంది ఆత్మలు) కథతో అనుసంధానించబడి ఉంది."నా కుటుంబం కృష్ణుడు మరియు రాధల గొప్ప భక్తురాలు, మరియు నేను కూడా పాఠశాలకు ముందు ఉదయాన్నే ప్రార్థించేదానిని. చిన్నతనంలో, నాకు దేవుడు అంటే ఏమిటో తెలియదు లేదా దేవుడే నాకు గురువు అవుతాడని నేను ఎప్పుడూ అనుకోను." - దాదీ రతన్, ఆమె 2002 ఇంటర్వ్యూలో తెలిపారు.

## 70వేల కిలోమీటర్లు పాదయాత్ర



ఈమె మార్గదర్శకత్వంలో అనేక మంది పాదయాత్రాలు, ర్యాలీలు చేసేవారని చెప్పారు. ఇప్పటివరకు ఆమె స్వయంగా సుమారు 70వేల కిలోమీటరక్లు పాదయాత్ర చేశారు. 2006లో 31వేల కిలోమీటర్లు చేయగా, అంతకుముందు 1985లో 13 పాదయాత్రలతో కలిపి సుమారు 40వేల కిలోమీటర్లు నడిచారు. బ్రహ్మకుమారీల శిక్షణ కేంద్ర నిర్వాహకురాలిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటివరకు ఆమె దేశవ్యాప్తంగా ఉన్న 4600 కేంద్రాల్లో సుమారు 46వేల మంది బ్రహ్మకుమారీలను తీర్చిదిద్దారు.

## వందేళ్ల వయసులోనూ అన్ని పనులు



దాది రతన్ మోహిని అసలు పేరు లక్ష్మి. ప్రస్తుత పాకిస్థాన్లోని హైదరాబాద్లో సంప్రదాయ కుటుంబంలో 1925 మార్చి 25 జన్మించారు ఇది ఇప్పుడు పాకిస్తాన్లో ఉంది. డాడీ తనను తాను వివరించుకున్నట్లుగా, ఆమె సిగ్గుపడేది, కానీ చాలా మంచి విద్యార్థి. చదువుకే ఎక్కువ సమయం కేటాయించేది. జ్ఞాన్కి వచ్చినప్పుడు (బ్రాహ్మ కుమారీలతో పరిచయం ఉంది), ఆమె వయస్సు కేవలం 13 సంవత్సరాలు. చిన్నప్పటి నుండి, ఆమెకు ఆరాధన మరియు ఆధ్యాత్మికత పట్ల కొంత మొగ్గు ఉంది, కానీ జీవితం తనను దేవునికి దగ్గరగా తీసుకువస్తుందని ఆమెకు తెలియదు.చిన్నతనంలో విద్యపై ఆసక్తి చూపిన రతన్, బ్రహ్మ కుమారీల గురించి తెలిసిన తర్వాత ఇటు వైపు మళ్లారు. 13 ఏళ్ల వయసులోనే బ్రహ్మకుమారీలలో చేరి ఆధ్యాత్మిక మార్గంలో పయనించారు. దేశ విభజన సమయంలో ఆమె రాజస్థాన్కు వచ్చారు. ఆమె చివరి రోజుల వరకు ఎంతో చురుకుగా ఉండేవారని బ్రహ్మకుమారీలు చెబుతున్నారు. వందేళ్ల వయసులోనూ ఉదయాన్నే 3.30 గంటలకు నిద్రలేచి పనులు చేసుకునేవారని వివరించారు. రాత్రి 10 వరకు సంస్థ కార్యకలపాలను పర్యవేక్షించేవారని తెలిపారు. క, హైదరాబాద్, కరాచీ నుంచి ఆమె అంతర్జాతీయ స్థాయిలో బ్రహ్మకుమారిస్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1954లో జపాన్లో జరిగిన వరల్డ్ పీస్ కాన్ఫరెన్స్లో బ్రహ్మకుమారీల తరపున పాల్గొన్నారు. అలాగే, హాంగ్కాంగ్, సింగపూర్, మలేషియాతో పాటు ఆసియా దేశాల్లోనూ దాది రతన్ మోహిన్ పర్యటించారు.

# రహానే శ్రమ వృథా

## కోల్కతాపై లఖ్నవూ విజయం - 4 పరుగుల తేడాతో కోల్కతా చిత్తు







ఐపీఎల్ 18వ సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్తో జరిగిన మ్యాచ్లో లఖ్నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్కతా విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. లఖ్నవూ నిర్దేశించిన 239 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కోల్కతా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 234 పరుగులు చేసి, విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. కోల్కతా ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) ధాటిగా ఆరంభించినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఆ తర్వాత బ్యాటింగ్కు వచ్చిన కెప్టెన్ రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులు), వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా ఆడారు. ఫోర్లు, సిక్సులు కొడుతూ, వికెట్ల మధ్య పరుగులు తీస్తూ మ్యాచ్ను నెమ్మదిగా కోల్కతా వైపు తిప్పారు.

ఒకానొక దశలో కోల్కతా విజయావకాశాలు మెరుగ్గా కనిపించాయి. అయితే, శార్దూల్ ఠాకూర్ వేసిన 13 ఓవర్ మొత్తం మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. మొదటి ఐదు బంతులు ఐదు వైడ్లు వేసి చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్న శార్దూల్ చివరి బంతికి రహానె వికెట్ తీయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. అప్పటి నుంచి నెమ్మదిగా కోల్కతా చేతుల్లో నుంచి లఖ్నవూ మ్యాచ్ను లాగేసుకుంది. రమణదీప్ సింగ్ (1), రఘువంశీ (5), రస్సెల్ (7) తక్కువ పరుగులకే పెవిలియన్కు చేరారు. రింకూ సింగ్ 38 (15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు), హర్షిత్ రాణా 10 (9 బంతుల్లో 2 ఫోర్లు) చివరిలో మెరుపులు మెరిపించిన ఫలితం లేకుండా పోయింది. లఖ్నవూ బౌలర్లలో ఆకాశ్దీప్, శార్దూల్ ఠాకూర్ చెరో రెండు వికెట్లు తీశారు. అవేశా న్, దిగ్వేష్ సింగ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన లఖ్నవూ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. సూపర్ ఫామ్లో ఉన్న మిచెల్ మార్ష్ (81బీ 48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సులు) ఈ సీజన్లో నాలుగో అర్ధ శతకం నమోదు చేశాడు. వన్డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (87లిబీ 36 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఐడెన్ మార్క్రమ్ (47బీ 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడి త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కోల్కతా బౌలర్లలో హర్షిత్ రాణా 2, ఆండ్రీ రస్సెల్ ఒక వికెట్ పడగొట్టారు.

వైభవ్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో మూడే పరుగులు రాగా.. ఆ తర్వాత మార్క్రమ్, మార్ష్ దూకుడు మొదలెట్టారు. స్పెన్సర్ జాన్సన్ను లక్ష్యంగా చేసుకుని బౌండరీలు బాదారు. జాన్సన్ వేసిన మొదటి రెండు ఓవర్లలో 30 పరుగులు రాబట్టారు. హర్షిత్ రాణా బౌలింగ్లో లఖ్నవూ ఓపెనర్లు చెరో సిక్స్ బాదారు. నరైన్ బౌలింగ్లో మార్ష్ వరుసగా సిక్స్, ఫోర్ కొట్టాడు. ఈ క్రమంలో 10 ఓవర్లకు స్కోరు 95/0గా నమోదైంది. హాఫ్ సెంచరీకి చేరువైన మార్క్రమ్ను హర్షిత్ రాణా ఔట్ చేసి కోల్కతాకు ఉపశమనాన్ని అందించాడు. అదే ఓవర్లో ఫోర్ బాది మార్ష్ అర్ధ శతకం అందుకున్నాడు. తర్వాత వచ్చిన పూరన్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మార్ష్ కూడా దంచికొట్టడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ జోడీ 11-15 ఓవర్ల మధ్య ఏకంగా 64 పరుగులు రాబట్టింది. దూకుడుగా ఆడుతున్న మార్ష్ను రస్సెల్ వెనక్కి పంపాడు. తర్వాత హర్షిత్ బౌలింగ్లో పూరన్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టి 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18 ఓవర్లో పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ ఓవర్లో అతను వరుసగా 4, 0, 4, 6, 4, 6 బాదేశాడు. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు వచ్చాయి.



# చెన్నైకి వరుసగా నాలుగో ఓటమి

## పంజాబ్ కింగ్స్ విజయం - 18 పరుగుల తేడాతో గెలుపు

చండీగఢ్: ఐపీఎల్ 18 లో పంజాబ్ కింగ్స్ మూడో విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్లో ఆ జట్టు 18 పరుగుల తేడాతో గెలుపొందింది. మొదట పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో) శతకంతో చెలరేగాడు. అనంతరం లక్ష్యఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితం అయింది. డేవాన్ కాన్వే (69బీ 49 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) రిటైర్డ్ ఔట్ అయ్యాడు. శివమ్ దూబె (42బీ 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు), రచిన్ రవీంద్ర (36బీ 23 బంతుల్లో 6 ఫోర్లు), ధోనీ (27బీ 12 బంతుల్లో ఒక ఫోర్, 3 సిక్సులు) రాణించినా సీఎస్కేకు ఓటమి తప్పలేదు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, మ్యాక్స్వెల్, యశ్ ఠాకూర్ ఒక్కో వికెట్ తీశారు. చెన్నైకి ఇది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం.

తొలుత పంజాబ్ బ్యాటర్లలో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) శతకంతో చెలరేగి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (52లిబీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీ సాధించాడు.

ఎనిమిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెస్ (34లిబీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడాడు. ఓపెనర్ ప్రభ్సిమ్రన్ డకౌట్ కాగా.. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (9), స్టొయినిస్ (4), నేహాల్ వధేరా (9), మ్యాక్స్వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, అశ్విన్ 2, నూర్ అహ్మద్, ముకేశ్ చౌదరి చెరో వికెట్ పడగొట్టారు.



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## తల్లీకొడుకుల అనుబంధంలో 'ముచ్చటగా బంధాలే'



నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ హిట్ అయ్యింది. మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. 'అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్ 'ముచ్చటగా బంధాలే' సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్‌లో సాంగ్‌ని లాంచ్ చేయ నున్నారు. మదర్ అండ్ సన్ బాండింగ్‌ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## 'చెరసాల' అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా ఉంటుంది

ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కథ్రి అంజమ్మ సమర్పణలో కథ్రి అంజమ్మ, శికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం 'చెరసాల'. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూలి .. 'మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం



ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. హీరో శ్రీజిత్ మాట్లాడుతూలి .. 'చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రం మీద నాలుగేళ్లు ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు. నేను కన్నడలో ఇది వరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.

## శివనిర్వాణ విడుదల చేసిన 'డియర్ ఉమ' టీజర్



తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్‌తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు ఇప్పటికే అంచనాల్ని పెంచేశాయి. తాజాగా డియర్ ఉమ టీజర్‌ను రిలీజ్ చేశారు. ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన శివ నిర్వాణ చిత్ర యూనిట్‌ను అభినందిం చారు. టీజర్ ఎంతో బాగుందని, ప్రేమతో పాటుగా అంతర్లీనంగా మంచి సందేశాన్నిచ్చే ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌నర్‌లా ఉండబోతోందని అన్నారు. 'గుడిలో దేవుడి వద్ద చేసే ప్రార్థనల కన్నా.. హాస్పిటల్‌లో నాలుగు గోడల మధ్య చేసే ప్రార్థనేలా ఎక్కువ' అంటూ ప్రారంభమైన టీజర్‌లో, 'రెండు జీవితాలు.. రెండు ప్రపంచాలు.. రెండు భావోద్వేగాలు.. ఇద్దరి ప్రేమలు.. ఒక హృదయం.. ఒక యుద్ధం', 'పేషెంట్స్‌కి, డాక్టర్లకు మధ్య మీలాంటి కమిషన్స్ ఏజెన్సీ, బ్రోకర్లు ఉండకూడదు సర్.. దీని కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను' అనే డైలాగ్స్ ఎంతో ఎమోషనల్‌గా అనిపించాయి.

## అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో భారీ చిత్రం



భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురు చూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించ నున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండి యన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీక రించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటి వరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్22గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముం దుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగిం చేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది.

## LENIN పవర్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు



మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని... స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో రివీల్ అయింది. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగు కూడా ఆడియన్స్‌ని కట్టిపడేసింది. "పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది అని రాయలసీమ స్లాంగ్‌లో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. సినిమాలో ఎమోషన్ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పకనే చెప్పింది. యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్‌కి ఉండాల్సిన పక్కా డైలాగులు ఉన్నాయనే ఫీల్‌ని క్రియేట్ చేసింది. అఖిల్ రాయలసీమ స్లాంగ్‌ను అద్భుతంగా అర్థం చేసుకుని పట్టుకోగలిగారు. ఆయన వాయిస్ మోడ్యూలేషన్ పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. విజువల్స్, టోన్... ప్రతిదీ టైటిల్ గ్లింప్స్‌కి బలం చేకూర్చేలా ఉంది.

## ఏప్రిల్ 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెలంగాణ నేపద్యంలో 1994లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధా రంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ... జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. సాంగ్స్ ప్రోమోస్ బాగున్నాయి. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## ఓదెల 2 లో శివశక్తి క్యారెక్టర్ చేయడం నా అదృష్టం




తమన్నా భాటియా హైలీ యాంటిసి పేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్-ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు, సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్ లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్ ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్ ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టోరీ ని బిగ్ స్కేల్ లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్ పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. క్యారెక్టర్ కు సహజత్వం, ఇంటన్సిటీని తీసుకొచ్చింది. మరోవైపు, వశిష్ట ఎన్ సింహ పాత్ర దుష్ట శక్తిగా భయాన్ని కలిగిస్తుంది, ప్రతి సన్నివేశంలో తన ప్రజెన్స్ టెర్రిఫిక్ గా వుంది. ఈ చిత్రంలో హెబ్బా పటేల్, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044